**మీ** ఆత్మీయులలో...స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 23-04-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 184 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# మహిళల ఆర్థిక ప్రగతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

## అక్కచెల్లెమ్మలకు మంచి జరగాలన్న ఆలోచనే బాబుకు లేదు

### ఒంగోలు బహిరంగ సభలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి







ఒంగోలు : గడిచిన మూడేళ్లలో మొత్తం రూ.3,165 కోట్లు అక్కాచెల్లెమ్మలకు అందజేశామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఒంగోలు బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముందుగా సాధికారత సారధులకు అభినందనలు తెలియజేశారు. తొలి ఏడాది సున్నా వడ్డీ కింద ప్రభుత్వం రూ.1,258 కోట్లు చెల్లించిందని, రెండో ఏడాది రూ.1,096 కోట్లు, వరుసగా ఇప్పుడు మూడో ఏడాది రూ. 1,261 కోట్లు చెల్లిస్తున్నట్లు సీఎం జగన్ తెలియజేశారు. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా దాదాపు కోటి 2లక్షల 16 వేలమందికి పైగా అక్క చెల్లెమ్మలకు మేలు కలిగిందని తెలియజేశారాయాన. "గతంలో 12శాతం దాకా వడ్డీలు కట్టాల్సి వచ్చేది. అక్కచెల్లెమ్మలకు

తరువాయి 2లో..

## పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని మంచి వృద్ధిలోకి రావాలి

### సున్నావడ్డీ పథకం నిధుల విడుదలలో కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున

### జిల్లాలోని అక్కచెల్లమ్మల ఖాతాల్లో రూ.43.83 కోట్లు జమ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహిళల ఆర్థిక ప్రగతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. అందుకే అక్కచెల్లమ్మలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం మహిళల పాలిట వరమని, ఆ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని మంచి వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకంలో భాగంగా స్వయం సహాయ సంఘాల సభ్యులకు మూడో విడత నిధులను విడుదల

తరువాయి 2లో..



## విశాఖ జాబ్‌మేళాలో దాదాపు 25 వేల ఉద్యోగాలు

- ఇప్పటికే 77 వేల ఉద్యోగార్థులు రిజిస్ట్రేషన్ మొత్తం 206 కంపెనీల రాక
- పక్కాగా ఏర్పాట్లు నేడు, రేపు (శని, ఆదివారాలు) ఏయూలో జాబ్‌మేళా
- అవసరం అయితే సోమవారం కూడా జాబ్ మేళా
- ఎంపీ, వి.విజయసాయిరెడ్డి ప్రకటన



విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైయస్సార్సీపి జాబ్ మేళా లో సుమారు 25 వేల మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఎంపీ విజయసాయి రెడ్డి పేర్కొన్నా రు. విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ, వైవీఎస్ మూర్తి ఆడిటోరియమ్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ అనుబంధ విభాగాల ఇంఛార్జ్ వి.విజయసాయిరెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీలో అన్ని ఏర్పాట్లు పూర్తి 206 కంపెనీలకు మొత్తం 206 గదుల కేటాయించారని అన్నారు. ప్రతి కంపెనీ వద్ద 4గురు వలంటీర్లు.

వార్త 8లో...

## నిందితులకు కఠిన శిక్ష పడేలా చేస్తాం

### : హోంమంత్రి తానేటి వనిత



విజయవాడ: విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో జరిగిన ఘటన హేయనీయమని హోంమంత్రి తానేటి వనిత అన్నారు. ఘటనకు సంబంధించిన నిందితులు ముగ్గురిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఇలాంటి సంఘటనలు జరిగినపుడు ప్రభుత్వం ఉపేక్షించదని తెలిపారు.

నిందితులను ఉరి తీయడం న్యాయస్థానం పరిధిలో ఉందని

తరువాయి 2లో..

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు

- రెండు జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున
- లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, వృద్ధులను అనుమతించరాదని సూచన



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని విశాఖపట్టణం, అనకాపల్లి జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున ఆదేశించారు. ఈ నెల 28వ తేదీన సబ్బవరం మండల పరిధిలోని పైడివాడ అగ్రహారంలో పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విచ్చేస్తున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లపై రెండు జిల్లాల అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఎలాంటి

తరువాయి 2లో..





Star Facilities with Economic Price
@999/-

Centrally located with good hospitality

- 32 " LED TV with USB drive
- E-Safe Locker
- Coffee / Tea Maker
- WIFI Internet
- 24 Hrs running hot/cold water
- Lift facility
- Standby Generator
- Complimentary Mineral Water Bottle







Hotel VB Grand
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers,
Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555

# జిల్లాను ప్రగతిపథంలోకి తీసుకువెళ్లాలి

## - శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్-



శ్రీకాకుళం, : జిల్లాలో మంచి అధికారులు ఉన్నారని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లాను ప్రగతిపథంలోకి తీసుకువెళ్లాలని మాజీ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. అందరికి మంచిచేసే ముఖ్యమంత్రి మనకు ఉన్నారని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. అందరూ కలిసికట్టుగా ఒకే తాటిపై నడుస్తూ జిల్లా అభివృద్ధి పథంలో పయనించేలా సమిష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుభకృత్ నామ సంవత్సరంలో అందరికి శుభాలు జరగాలని, ఈ ఏడాదిలో జిల్లా ప్రగతిపథంలో పయనించాలని కోరుతున్నట్లు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మరియు స్థాయి సంఘాల అధ్యక్షురాలు పిరియా విజయ అన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన, ముఖ్యకార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీపతి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. 2వ స్థాయి సంఘ సమావేశానికి నరసన్నపేట శాసనసభ్యులుహాజరయ్యారు. తొలుత 6వ స్థాయి సంఘ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజాపరిషత్ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహన్ రావు అధ్యక్షత వహించగా జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి బి.లక్ష్మీపతి పాల్గొన్నారు. ముందుగా ఎస్.సి,బి.సి కార్పొరేషన్లు, బి.సి,ఎస్.సి సంక్షేమ శాఖలు, విభిన్న ప్రతిభావంతులు,నెడ్ క్యాప్, జిల్లా పౌర సరఫరాల శాఖల్లో చేపడుతున్న కార్యక్రమాలు గురించి వివరాలు తెలుసుకున్న ఆయన బి.సి సంక్షేమం, పౌర సరఫరాల శాఖల ప్రగతి నివేదికలపై అధికారుల నుండి సరైన అవగాహన లేకపోవడం బాధకరమన్నారు. కార్యాలయ అధికారులు లేదా ప్రతినిధులు సమావేశాలకు హాజరైనపుడు నివేదికలోని అంశాలపై పూర్తి అవగాహన చేసుకొని రావాలని కోరారు.అన్నపూర్ణ కార్డుదారు లకు బియ్యం పంపిణీ, నియోజకవర్గ స్థాయి వసతి గృహాల ఏర్పాటు పట్ల అధ్యక్షులు అడిగిన ప్రశ్నలకు అధికార ప్రతినిధుల నుండి సరైన సమాధానం రాకపోవ డంతో అధ్యక్షులు ఈ విధంగా స్పందించారు. అధికారులకే సరైన అవగాహన లేకపోతే ప్రజలకు ఎలా అందిస్తారని ప్రశ్నించారు. ఇది మూడవ సమావేశమని, ప్రతి సమావేశంలో పౌర సరఫరాల శాఖ నుండి సరైన స్పందన రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఇటువంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశించారు. స్వావలంబన యాప్ ద్వారా చేపట్టిన సర్వేపై ఆరా తీసిన అధ్యక్షులు గ్రామ సచివాల యాలు వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా సర్వే చేయించాలని కోరారు.వెనుకబడిన తరగతుల సంక్షేమానికి సంబంధించి జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన అమలులో బయోమెట్రిక్ లో సాంకేతిక లోపాలు లేకుండా చూడాలని అన్నారు. అలాగే దుకాణాలు లేని అర్హులైన రజకులకు జగనన్న చేదోడు పథకం వర్తింపజేయాలని గ్రామ స్థాయిలో వాలంటీర్లు, సంక్షేమ అధికారులు,కార్యదర్శిల ద్వారా నిజమైన లబ్ధిదారులను ఎంపికచేసి పథకాన్ని వర్తింపజేయాలని సూచించారు. సంతకవిటి మండలం నుండి వచ్చిన దరఖాస్తులపై తగు చర్యలు తీసుకోవాలని విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికార ప్రతినిధిని కోరారు. 3వ స్థాయి సంఘం జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు పాలిన శ్రావణి అధ్యక్షతన వ్యవసాయ, మార్కెటింగ్, మత్స్య శాఖ, పట్టు పరిశ్రమ, ఉద్యానవన, అటవీ(సామాజిక వన విభాగం ) శాఖలపై చర్చించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీధర్ మాట్లాడుతూ డా.వై.ఎస్.ఆర్. రైతుభరోసా పథకం ద్వారా 2021-22 సం.లో 3లక్షల 78వేల 685 మంది రైతులకు రూ.525.62 కోట్లు పంపిణీ చేశామని,అలాగే వై.ఎస్.ఆర్. సున్నావడ్డీ పంట రుణాలు, వై.ఎస్.ఆర్.ఉచిత పంటల బీమాతో పాటు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను సి.హెచ్.సీల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు సభ్యులకు వివ రించారు. తదుపరి ఆయా శాఖల జిల్లా అధికారులు శాఖల్లో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు గూర్చి సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు ఎరువులు అందు బాటులో ఉంచాలన్నారు. అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించాలని, ఆదిశగా ఆయా శాఖలు పనిచేయాలని ఆమె కోరారు. 5వ స్థాయి సంఘ సమావేశం జంపు కన్నతల్లి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, స్త్రీ సదరం,జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి సంస్థల ద్వారా అందిస్తున్న సేవలు గురించి ఆరా తీశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు సీడాప్ ద్వారా నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాల వివరాలను ప్రజలకు తెలిసేలా ప్రచారం కల్పించాలని జి.సిగడాం జెడ్.పి.టి.సి కాయల రమణ అధికారులకు సూచించారు. అలాగే సమావేశాలకు అధికారులు గైర్హాజరు కావడం శుభ పరిణామం కాదని అభిప్రాయ పడ్డారు. తమ మండలంలోని ముషినివలస పంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో టీచర్ లేరని, ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా ఆయాకు బాధ్యతలు ఇచ్చారని కాయల రమణ ప్రశ్నించగా దానిపై చర్యలు తీసుకుంటామని అధికారులు బదులిచ్చారు. స్త్రీనిధి రుణం పొందాలంటే కావలసిన అర్హతలు మరియు స్త్రీనిది సేవలు గురించి ప్రజలకు తెలియజేయాలని అధ్యక్షులు కోరారు. ఈ సమావేశాల్లో సరుబుజ్జిలి, కోటబొమ్మాలి, రణస్థలం, పాతపట్నం,రాజాం,లావేరు, నరసన్నపేట, భామిని, జి.సిగడాం,బూర్జ, ఆమదాలవలస జిల్లాపరిషత్ ప్రాదేశిక సభ్యులు సురవరం నాగేశ్వరరావు, దుబ్బ వెంకట రమణరావు,టి.సీతారాం, లింగాల ఉషారాణి, బండి నర్సింహులు, మీసాల సీతంనాయుడు, చింతు అన్నపూర్ణ, బొడ్డేపల్లి చిన్నమ్మి, కాయల రమణ, బెజ్జిపురం రామారావు, బెండు గోవిందరావు, జిల్లా అధికారులు సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పి.రత్నం, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఈ.అనూరాధ, బి.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఆర్.గడ్డెమ్మ, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీధర్, ప్రణాళిక శాఖ సంయుక్త సంచాలకులు ఎల్.లక్ష్మీప్రసన్న, పట్టుపరిశ్రమ సహాయ సంచాలకులు కె.సాల్మన్ రాజు, జిల్లా ఉద్యాన వన అధికారి రత్నాల వరప్రసాద్, అదనపు అటవీ శాఖాధికారి జి.లక్ష్మణ్, నీటిపారుదల పర్యవేక్షక ఇంజినీర్ డోల తిరుమలరావు, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, ఐ.సి.డి.ఎస్ పథక సంచాలకులు కె.ఆనంతలక్ష్మి, గృహనిర్మాణ సంస్థ పథక సంచాలకులు ఎం.గణపతిరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు




మధురవాడ (విజయభాను న్యూస్) : మందు బాబులపై పీఎంపాలెం పోలీసులు శుక్రవారం కొరడా ఝులిపించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పై పిఎం పాలెం ట్రాఫిక్ సీఐ టి వి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మధురవాడ క్రికెట్ స్టేడియం వద్ద వాహన తనిఖీలతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు



మధురవాడ : టీడీపీ పట్ల యువత ఆకర్షితులు అవుతున్నారని అందుకు రికార్డు స్థాయిలో సభ్యత నమోదే నిదరశనమని 6వ వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ అన్నారు. మహా విశాఖ జోన్ 2 పరిధి 6వ వార్డులో శుక్రవారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గున్నారని, రాబోవు ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసేలా ప్రతి కార్యకర్త కృషిచేయాలని పిలుపు నిచ్చారు. బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఆనంద్ బాబు మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పార్టీని బలోపేతం చేయాలన్నారు. టీడీపీ కి కంచుకోట అయిన భీమిలి నియోజక వర్గం మొత్తం రికార్డ్ స్థాయిలో ప్రతి ఒక్కరూ కూడా సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా అధికారం తెలుగుదేశం పార్టీదేనని ఈ సందర్భంగా అయన తెలిపారు. కార్యక్రమంలో కేవిఆర్ క్యాటరింగ్స్ అధినేత జి గురునాథ్, సత్యన్నారాయణ, బలరాం, సర్వదేవుళ్లు, గిరి తదితరులు పాల్గొన్నారు.

## నిందితులకు కఠిన శిక్ష పడేలా చేస్తాం

చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని పేర్కొన్నారు. బాధితురాలికి ఇల్లు కూడా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని, యువతి చేస్తానంటే ఉద్యోగం కూడా ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు సూచించామని హోంమంత్రి పేర్కొన్నారు. యువతి ఆరోగ్యం నిలకడగా ఉందని, నిందితులను కఠినంగా శిక్షించాలని సీఎం జగన్ ఆదేశించారని తానేటి వనిత తెలిపారు. పెస్టిసైడ్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగిని తొలగించామని తెలిపారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించిన సీఐ, ఎస్సైలను సస్పెండ్ చేశారని అన్నారు. చంద్రబాబు మానసికంగా బాధపడుతున్న యువతి విషయంలోనూ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఇలాంటి ఘటనలు జరిగినపుడు ఇంత వేగంగా చర్యలు తీసుకోలేదని అన్నారు. సీఎం వైఎస్ జగన్ ఒంగోలు పర్యటన దృష్టి మరల్చేందుకు చంద్రబాబు కుయుక్తులు పన్నుతున్నారని మండిపడ్డారు.

మొదటి పేజీ తరువాయి

# మహిళల ఆర్థిక ప్రగతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

మంచి జరగాలన్న ఆలోచనే గత ప్రభుత్వం చేయలేదు. పైగా సున్నా వడ్డీ పథకాన్ని గత ప్రభుత్వం రద్దు చేసిన పరిస్థితులున్నాయి. కానీ మన ప్రభుత్వంలో ప్రతి ఏడాది మహిళలకు భరోసా ఇస్తున్నాం" అని సీఎం జగన్ పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా 35 నెలల కాలంలో 1,36,694 కోట్లు లబ్ధిదారులకు అందించామని ఆయన పేర్కొన్నారు. ఎక్కడా లంచాలకు తావులేకుండా లబ్ధిదారులకు మేలు జరిగిందని ప్రస్తావించారు. అంతేకాదు.. సామాజిక న్యాయం అన్నది మాటల్లో కాదు.. చేతల్లో చూపించిన ప్రభుత్వం తమదని, మంత్రి పదవులు 70 శాతం దాకా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చామని సీఎం వైఎస్ జగన్ గుర్తు చేశారు. ప్రసంగం అనంతరం.. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు బ్యాంకుల్లో తీసుకున్న రుణానికి సంబంధించిన వడ్డీని వరుసగా మూడో ఏడాది వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం లబ్ధిదారుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి జమచేశారు. 70 శాతం మంత్రి పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చాం. 5 డిప్యూటీ సీఎంలుంటే మళ్లీ ఎస్సీ, ఎస్టీ, బీసీలనే కొనసాగించాం. ఇంతకంటే సామాజిక న్యాయం ఎప్పుడైనా ఎక్కడైనా చూశారా. సామాజిక న్యాయమన్నది మాటల్లో కాదు చేతల్లో చేసి చూపించాం అని సీఎం జగన్ అన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు బ్యాంకుల్లో తీసుకున్న రుణానికి సంబంధించిన వడ్డీని వరుసగా మూడో ఏడాది వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం లబ్ధిదారుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి జమచేశారు.

**35 నెలల కాలంలో రూ.1,36,694 కోట్లు ప్రజల చేతుల్లో పెట్టాం**

సంక్షేమ పథకాల ద్వారా 35 నెలల కాలంలో 1,36,694 కోట్లు ప్రజల చేతుల్లో పెట్టాం. ఎక్కడా లంచాలకు తావులేకుండా లబ్ధిదారులకు మేలు జరిగింది. కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు ఆపలేదు. మీ ఇబ్బందులే నా ఇబ్బందులుగా భావించాను. ఇంత మంది జరుగుతున్నా కూడా బాబు పాలనే కావాలని దుష్టచతుష్టయం అంటోంది. దుష్టచతుష్టయం అంటే చంద్రబాబు, ఉచితంలో ఆర్థిక విధ్వంసం అని చంద్రబాబు విమర్శలు చేస్తున్నారు. ఏపీని మరో శ్రీలంకగా మారుస్తున్నారని అంటున్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను చంద్రబాబులా పక్కన పడేస్తే రాష్ట్రం అమెరికా అవుతుందట. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఈ పథకాలను ఆపేయాలని టీడీపీ నేతలు అంటున్నారు. పేదలకు మంచి చేయొద్దని అంటున్నారు. ఇలాంటి రాక్షసులతో, దుర్మార్గులతో యుద్ధం చేస్తున్నామని సీఎం జగన్ అన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద ఏటా రూ.2వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని ఆలోచన చేసిన ప్రభుత్వం మనది. వైఎస్సార్ చేయూతతో రూ.9,180 కోట్లు చెల్లించాం. వైఎస్సార్ ఈబీసీ నేస్తం కింద రూ.589 కోట్లు చెల్లించాం. 31 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు ఇచ్చాం. నాలుగింట ఒకవంతు మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చాం. అక్కచెల్లెమ్మలకు తోడుగా ఉన్నాం. చదువుల కోసం తల్లిదండ్రులు అప్పుల పాలు కాకూడదు. జగనన్న విద్యాదీవెనలో 21.55లక్షల మందికి సాయం చేశాం. పిల్లల చదువులకు పూర్తి పీజు రీఎంబర్స్‌మెంట్ చేశాం. జగనన్న విద్యాదీవెనలో రూ.6,966 కోట్లు ఇచ్చాం. పాతబకాయిలను కూడా మనమే తీర్చాం.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు

లోపాలు తలెత్తకుండా అందరూ సమన్వయంతో వ్యవహరించాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సభా ప్రాంగణం పరిధిలో పార్కింగ్ ఏర్పాట్లు ప్రణాళికాయుతంగా చేయాలని, లబ్ధిదారులకు అసౌకర్యం కలగకుండా సభకు తరలించాలని చెప్పారు. సమావేశానికి వచ్చే లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా తాగునీరు, మజ్జిగ అందజేయాలని ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి సభకు వచ్చే లబ్ధిదారులకు బస్సుల్లోనే టిఫిన్, భోజనం అందజేయాలని సూచించారు. పోలీసు శాఖ వారు, ఇతర విభాగాల అధికారులు సమావేశం జరగనున్న ప్రాంతాన్ని ముందుగా సందర్శించి ఆయా శాఖలకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ మెడికల్ స్టాళ్లు పెట్టాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. సభా ప్రాంగణానికి చేరుకొనే రోడ్డుకు ఇరువైపులా తుప్పలను తొలగించి చదును చేయాలని ఆర్ అధికారులను ఆదేశించారు. వేసవి, సభకు అధిక సంఖ్యలో జనం వచ్చే అవకాశం ఉన్నందున అందరూ ఉదయం 9.30 గంటలకు ముందే ప్రాంగణానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడికక్కడ తాగునీరు, మజ్జిగ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. అలాగే లబ్ధిదారులను తీసుకొచ్చేందుకు ఏర్పాటు చేసే ప్రతి బస్సుకూ ఒక ఇన్ ఛార్జిని నియమించాలని జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీ షాకు సూచించారు.

వయసు పైబడిన వారిని అనుమతించరాదు వేసవి దృష్ట్యా వయసు పైబడిన వారిని సభకు తీసుకురావటం గానీ, అనుమంతించటం గానీ చేయొద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిపై ప్రతి సచివాలయ పరిధిలోని సిబ్బందికి, వాలంటీర్లకు అవగాహన కల్పించాలని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు ఒక వేళ సభకు రాకపోయినా పట్టా తప్పకుండా వారి ఇంటింకి అందజేస్తామని పేర్కొన్నారు. అలాగే లబ్ధిదారుల సౌకర్యార్థం సభా ప్రాంగణంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి పట్టాలు అందజేస్తామని వివరించారు. వేసవి దృష్ట్యా సమావేశాన్ని వీలైనంత త్వరగానే ముగించే అవకాశం ఉందని కావున ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలని సూచించారు.

సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీ షా, విశాఖ పోలీస్ కమిషనర్ శ్రీకాంత్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ పి. రవి సుభాష్, అనకాపల్లి ఎస్పీ గౌతమీ శాలిని , జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి,రెండు జిల్లాకు సంబంధించిన ఆర్డీవోలు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని మంచి వృద్ధిలోకి రావాలి




చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం ఒంగోలు నుంచి ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, విశాఖ నగర్ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వీఎంఆర్డీఏ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయ నిర్మల, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున హాజరయ్యారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలని స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఎన్నో విధాలా కృషి చేస్తోందని అందులో వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ప్రధానమైనదని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలోని 31,532 స్వయం సహాయక సంఘాల్లోని అక్కచెల్లెమ్మలకు మూడో విడత సాయంలో భాగంగా రూ.43.83 కోట్ల ప్రయోజనం చేకూరిందని తెలిపారు. విశాఖపట్టణం జిల్లా రూరల్ పరిధిలోని ఆనందపురం, భీమునిపట్నం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లోని 5,075 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.4.11 కోట్లు, అర్బన్ పరిధిలో 26,457 సంఘాలకు గాను రూ.39.72 కోట్లు మొత్తం కలిపి రూ.73.83 కోట్లు మహిళా సభ్యుల ఖాతాలకు జమయ్యాయని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో చూసినట్లయితే 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.64.16 కోట్లు, 2020-21 సంవత్సరంలో రూ.66.42 కోట్లు ఆర్థిక సాయం అందిందని వివరించారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి స్వయం సహాయ సంఘ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలకు అగ్రస్థానం కల్పిస్తూ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.

మహిళలకు అన్ని విధాలా అండగా నిలుస్తున్న ఈ ప్రభుత్వానికి మహిళలు కూడా అండగా నిలవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. నాడు పావలా వడ్డీ పథకం ప్రవేశ పెట్టడంలో రాజశేఖర్ రెడ్డి, నేడు సున్నా వడ్డీ పథకం ప్రవేశ పెట్టడంలో జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేకతను చాటుకున్నారని పేర్కొన్నారు. అనంతరం విశాఖ అర్బన్ పరిధిలోని మహిళా సంఘ సభ్యులకు, రూరల్ పరిధిలోని మహిళా సంఘ సభ్యులకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, నగర్ మేయర్, వీఎంఆర్డీఏ ఛైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సున్నావడ్డీ పథకం తాలూక చెక్కులను అందజేశారు.

కార్యక్రమంలో అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ పీడీ కె.వి. పాపునాయుడు, వివిధ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మరియు డ్రగ్స్ వాడకంపైన అవగాహన సదస్సు




భీమునిపట్నం(విజయభాను న్యూస్) : భీమిలీ మండలం దాకమర్రి లో గల రఘు ఇంజినీరింగ్ కాలేజ్ లో గంజాయి మరియు డ్రగ్స్ వాడకం పైన అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు, యువతకు డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్ఫలితాలు, నష్టాలును విద్యార్థులుకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఏసీపి నార్త్ చుక్క శ్రీనివాస్, సి ఐ జీ వి రమణ ,ఎస్. ఐ. జి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి

## పార్టీకి కార్యకర్తలే బలం

## టీడీపీ నాయకులు మేరుగు బాపునాయుడు



అచ్యుతాపురం ( విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని టీడీపీ సీనియర్ నాయకులు మేరుగు బాపు నాయుడు అన్నారు . మండలంలో పూడి మడక గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేరుగు బాపునాయుడు ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారం భించారు. ఈ సందర్భంగా మేరుగు బాపు నాయుడు మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే బలం అన్నారు . ప్రతి వీధిలోనూ ప్రతి వార్డు లోనూ ఆయా వార్డులకు సంబంధిం చిన కార్యకర్తలు సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రతిరోజు చేయాలని ప్రతి వార్డు లోనూ 300 సభ్యత్వాలు 16 వార్డులకు 4800 సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. పూడిమడక తెలుగు దేశం పార్టీకి అత్యధిక ప్రజాదరణ కలిగిన గ్రామమని, అధిక సభ్యత్వ నమోదు చేయించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టియన్ టియుసి ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు , గ్రామ పార్టీ అధ్యక్షులు మేరుగు వెంకటరావు , సమ్మంగి లక్ష్మణ, కోవిరి బంగారయ్య, యజ్జల బిడిబాబు, ఉమ్మిడి కొండయ్య, మేరుగు మహేష్, కోవిరి దుర్గారావు, ధోని ఎర్రయ్య, వాసుపల్లి బండియ్య , బిడిబాబు, నూకరాజు , బుజ్జి తదితరులు పాల్గొన్నారు

# జోరుగా బూత్ కమిటీల నియామకం

## 22వ వార్డు లో కర్రి రామ్ గోపాల్ ఆధ్వర్యంలో...



అనకాపల్లి జిల్లా (నర్సీపట్నం) స్థానిక ఎమ్మెల్యే పట్ల ఉమాశంకర్ గణేష్ ఆదేశాల మేరకు బూత్ కమిటీల నియామకం చేపడుతున్నట్లు 22వ వార్డులోని వైఎస్సార్సీపీ నాయకులు ప్రముఖ సినీ నిర్మాత రామ్ గోపాల్ విలేఖర్లకు తెలియజేశారు శుక్రవారం సాయంత్రం వార్డులోని కార్యాలయం వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమా వేశంలో...22వ వార్డ్ బూత్ కమిటీల నియామకం కోసం సమావేశానికి పెట్ల.అప్పలనాయుడునీలం రాంబాబు, కోనేటిశ్రీను,పెద్ద రాజు,...

నంబూరి కాంత్,మీసాల సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు అన్నారు. పార్టీ అధిష్టానానికి పనిచేసే నాయకు లను బూత్ కమిటీ మెంబర్ గా ఎన్నుకోవడం జరుగుత ుందని ఆయన తెలిపారు.



# అప్పన్న చందనోత్సవం కు కంట్రోల్ రూం ఏర్పాటు

## ఈఓ కార్యాలయంలో నేటి నుంచి అందుబాటులోకి రానున్న సేవలు



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం లో వచ్చేనెల 3 న జరగనున్న స్వామి వారి చందనోత్సవం కు భక్తులకు, వి ఐ పి లకు , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కోసం ,ప్రభుత్వ శాఖల అధికారుల కి ఉత్సవ విశేషాలు, దర్శన టిక్కెట్లు, ప్రత్యేక పాసులు, వి వి ఐ పి టిక్కెట్లు జారీ కి రిక్వెస్ట్ లేఖలు స్వీకరణ తదితర అంశాల వివరాలను తెలియజేసేందుకు దేవస్థానం ఇఓ ఎంవి సూర్య కళ ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నారు. ఈఓ కార్యాలయంలో శనివారం నుంచి ఈ కేంద్రం అందు బాటులోకి వస్తుంది.

మే ఒకటో తేదీ సాయంత్రం వరకూ ఈ కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. 089127 15435 నంబర్ లో దేవస్థానం అధికారు లను సంప్రదించాలని ఇఓ తెలిపారు.

# నవధాన్యాల సాగు - నేల తల్లికి బాగు



సబ్బవరం, (విజయభాను న్యూస్) : మండలంలోని అమృతపురం గ్రామంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయం లో భాగంగా నవధాన్యాలు సాగు - నేలతల్లికి బాగు అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎపి సి ఎన్ ఎఫ్, డిపిఎం మోహనరావు ముఖ్య అతిథిగా విచ్చేసారు.మహిళా సంఘాలు, రైతులు, లీడ్ ఫార్మర్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనం వాతావరణ మార్పులు, కర్బన ఉద్గారాలు, గ్లోబల్ వార్మింగ్, మరియు ఇతర వాయు కాలుష్యాల చర్చిస్తున్నామని, కానీ మట్టిని పట్టించుకోలేదని, మన మట్టిలో కోట్లాది సంఖ్యలో జీవరాశులు సమృద్ధిగా నివాసం ఉంటున్నాయన్నారు.ఒక్కసారి మట్టిలోని సారం కోల్పోతే మనం ఈ భూమండలము లోని అనేక ప్రయోజనాలు కోల్పోయినట్లేనన్నారు. ప్రపంచంలోని బాధ్యతగల ప్రతి ఒక్క శాస్త్రవేత్త ఐక్యరాజ్యసమితి సంస్థలు మనకు కేవలం 80 నుండి 100 పంటలు సరిపడా నేల మాత్రమే మిగిలి ఉందని స్పష్టం చేశామన్నారు. అంటే దాదాపు 45 నుండి 50 సంవత్సరాలకు సరిపడా పంట భూమి మాత్రమే భూమిపై మిగిలి ఉందని, 2045 ప్రస్తుత ఆహార ధాన్యాలు ఉత్పత్తుల కంటే 40 శాతం తక్కువ ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేస్తోందని తెలిపారు. అప్పటికి మన జనాభా 930 కోట్లకు చేరుతుందన్నారు. అప్పుడు ఆహార కొరత ఊహించని రీతిలో ఏర్పడుతుందన్నారు.ఈ ఆహార కొరత వల్ల ప్రపంచమంతా అంతర్యుద్ధాలు చెలరేగుతాయని, మట్టి అంతరించిపోతుందని,దాని వలనఅనేక సమస్యలు ఉద్భవిస్తాయన్నారు. కాబట్టి మట్టిని సజీవ భూసారం గా ఉంచడం తప్పనిసరి అని తెలిపారు.అందువలన ఆరుబయట నేలలో తవ్వి వదిలేసిన భూములు సూర్యరశ్మికి లోను కావడం వల్ల సూక్ష్మ జీవజాలం నశించిపోతుందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించి భూసారాన్ని కపాడాలన్నారు.

వేసవిలో మన భూమిని కాపాడడానికి 18 నుండి 24 రకాల విత్తనాలు వెదజల్లాలన్నారు. ఈ కార్యక్రమములో సబ్బవరం వైఎస్సార్ డైరెక్టర్ సబ్బవరపు నాగభూషణంపాల్గొని, వారి చేతుల మీదగా నవధాన్య కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ పి సి ఎన్ ఎఫ్ సిబ్బంది రామకృష్ణ, గణేష్,

ఎస్.రాజారావు ఎం లక్ష్మీ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## పాదయాత్ర ద్వారా సింహాచలం చేరుకున్న

# టీడీపీ మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

## భారీ ఎత్తున స్వాగతం పలికిన 98వవార్డు నాయకులు కార్యకర్తలు





సింహాచలం (విజయభాను న్యూస్) : మండుటెండలో కాళ్లకు చెప్పులు లేకుండా గాజువాక నుండి పాదయాత్ర చేస్తూ సింహాచలం చేరుకుని అప్పన్న స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాదయాత్రకు మహిళ కార్యకర్తలు హారతులు ఇస్తూ బ్రహ్మరథం పట్టారు.

పెంచిన విద్యుత్ఆర్టీసీ కరెంట్ చార్జీలు నిత్యావసర వస్తువుల ధరలు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై విశాఖ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గాజువాక నుండి సింహాచలం వరకు పాదయాత్ర చేపట్టారు.అడుగడుగున టిడిపి కార్యకర్తలు,పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.అందులో భాగంగా గోపాలపట్నం బంక్ జంక్షన్ వద్ద 89వ వార్డు కార్పొరేట్ దాడి.వెంకటరమేష్ గాజువాక నుండి సింహచలం పాదయాత్ర గా వెల్తున్న పల్లా శ్రీనువాసు కి పులమాల వెసి సంగిభావం తెలిపారు.సింహచలం చేరుకున్న పల్లా శ్రీనువాసు కు ఆపార్టీ 98వ వార్డు కార్పొరేట్ పిసిని వరహ నరసింహం,పాశర్ల ప్రసాద్ గజమాలతో సత్కరించారు.ఆనంతరం అప్పన్న తొలిపావంచా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మెట్ల మార్గం ద్వారా సింహగిరిపై కి చేరుకున్నారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు,ఆదాయ వనరులు,యువతకు ఉద్యోగ అవకాశాలు, పెంచిన విద్యుత్,ఆర్టీసీ చార్జీలు నిత్యవసర వస్తువులు వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మా నాయకుడు చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు...

బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా ప్రజల పక్షాన టిడిపి ప్రభుత్వం నిలబడుతూ గాజువాక నుంచి సింహాద్రి అప్పన్న సన్నిధి వరకు పాదయాత్ర చేస్తున్న మని అన్నారు.విశాఖపట్నం క్యాపిటల్ సిటిగా చేస్కనని చెప్పి జగన్మోహన్ రెడ్డి తల్లి విజయమ్మ విశాఖ లో ఓటమి చెందడంతో ఇక్కడ ప్రజల మీద కసితో విశాఖ జిల్లా ని మరుగుజ్జు జిల్లా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వైయస్సార్ రాక్షస పాలన నుంచి ఈ రాష్ట్రాన్ని సింహాద్రి అప్పన్న కాపాడాలని,మరలా వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ను ముఖ్యమంత్రి చేయాలని అప్పన్న స్వామిని కోరానని అన్నారు ఈ కార్య క్రమంలో టీడీపీ 98 వ వార్డు కార్పొరేటర్ పీ వీ నరసింహం టీడీపీ రాష్ట్ర స్పోక్స్ పర్సన్ సతివాడ శంకర్ రావు పంచదార్ల శ్రీను గుసిడి బాబు రౌతు రాంబాబు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గన్నారు

# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఈ నెలలో జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై కలక్టరేట్ సమావేశమందిరంలో అధికారు లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఈ పరీక్షలను విశాఖ జిల్లాలోని 72 కళాశాలలు పరీక్షా కేంద్రాలగా ఎంపిక చేయడం జరిగిందని, ఇందులో సాంఘిక సంక్షేమ కళాశాలలు-2, ట్రైబల్ కళాశాల-1, ఎయిడెడ్ కళాశాల-1, ప్రైయివేట్ కళాశాలలు- 68 ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లా అధికారులందరూ సమన్వయంతో పని చేసి, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు చూడాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు తేది 6-5-2022 నుండి 19-5-2022 వరకు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, నిరంతర విద్యుత్తు, హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష సమయం ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12.00 వరకు ఆయా ప్రాంతాలలో 144 వ సెక్షన్ అమలులో ఉంటుందని మరియు పరీక్షా కేంద్రాలలో అనుమతి లేనిదే ప్రవేశించరాదని, అతిక్రమించిన వారికి చట్ట పరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేసారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్షలు వ్రాయరాదని అధికారులను ఆదేశించారు. పరీక్షా సమయాల్లో ఉదయం 7 గంటల నుండి 8.30 వరకు, పరీక్ష పూర్తయిన తరువాత మధ్యాహ్నం 12.30 నుండి 2 వరకు స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.ఓ ఎమ్.వినోద్ బాబు, ఉప విద్యాశాఖాదికారులు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్, విద్యుత్తు, వైద్య ఆరోగ్య, రవాణా, తపాలా , పోలీసు తదితర అధికారులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## భావితరానికి బంగరుబాటలు

రేపటి ఉద్యోగాలకు అత్యవసరమైన నైపుణ్యాలను గుర్తించడం, నేటి విద్యార్థుల్లో వాటికి ప్రోదిచేసేలా కార్యాచరణ రూపొందించడం, ఆ మేరకు పిల్లల సామర్థ్యానికి పదును ెట్టడం- నవతరం భవితకు బంగరుబాటలు వేసే విశిష్ట విధానాలివి. సింగపూర్, జర్మనీ ప్రభృత దేశాలు ఆ మేరకు ప్రత్యేక కార్యక్రమాలతో తమ విద్యార్థులను ప్రణాళికాబద్ధంగా సానపడు తున్నాయి. తద్భిన్నంగా కాలంచెల్లిన పాఠ్యప్రణాళికలతో దేశీయంగా చదువులు చట్టుబండలవుతున్నాయి. భారతీయ పరిశ్రమల సమాఖ్య భాగస్వామ్యంతో 'వీబాక్స్' సంస్థ వెలువరించిన 'ఇండియా నైపుణ్యాల నివేదిక-2021' ప్రకారం- దేశవ్యాప్తంగా నూతన ఎంసీఏ పట్టభద్రుల్లో ఉద్యోగాలు సాధించగలిగిన సమర్థులు కేవలం 22శాతం. పాలిటెక్నిక్ పరిస్థితీ అధ్వానమే! దాన్ని పూర్తిచేస్తున్న వారిలో మూడొంతుల మంది తగిన నైపుణ్యాలను ఒడిసిపట్టలేకపోతున్నారు. ఎంబీఏ, ఇంజినీరింగ్ విద్యార్థుల్లో సగంమందికి పైగా సామర్థ్యాల లేమితో ఉద్యోగాల సాధనలో వెలాతెలాపోతున్నారు. 'భారతరత్న' సీఎన్ఆర్ రావు గతంలో ఉద్ఘాటించినట్లు- పాఠ్యాంశాల నవీకరణలో చురుగ్గా వ్యవహరించని విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థలదే ఈ పాపం! పాఠ్యపుస్తకాల నుంచి పరీక్షల నిర్వహణ వరకు మేటవేసిన పలు సమస్యలతో బడి చదువులూ అదే తీరుగా వట్టిపోతున్నాయన్నది యథార్థం. కొవిడ్ మహమ్మారి విజృంభించి విద్యాప్రమాణాలు మరీ దిగనాసిపోయిన దుస్థితిలో... 2022-23 విద్యాసంవత్సరానికి బోధనా ప్రణాళికల హేతుబద్ధీకరణకు జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్సీఈఆర్టీ) సమాయత్తమవుతోంది. సంక్షోభ సమయంలో పిల్లలపై భారం తగ్గించేందుకు పాఠ్యపుస్తకాల్లో మార్పులుచేర్పులు చేయాలని ఆ సంస్థ తాజాగా నిశ్చయించింది. తరగతి గదిలో మూసవిధానాల దుష్ఫలితంగా భారతీయ విద్యార్థుల్లో అత్యధికులు జ్ఞానార్జనలో విఫలమవుతున్నారని యునిసెఫ్ లోగడే హెచ్చరించింది. దేశాభివృద్ధికి విఘాతకరమైన ఆ దురవస్థ తొలగిపోవాలంటే- అన్ని స్థాయుల పాఠ్యప్రణాళికలూ ఎప్పటికప్పుడు నవ్యతను సంతరించుకోవాలి. మార్కులు, ర్యాంకులే లక్ష్యంగా సాగే బట్టీ చదువుల్ని వదిలిపెట్టి భావితరానికి జీవన నైపుణ్యాలను అందించే మేలిమి విద్యావ్యవస్థను కొలువుతీర్చాలి! చిన్ననాటి నుంచే వృత్తివిద్యలను బోధిస్తే, ఏ దశలో చదువుకు దూరమైనా పిల్లలు తమ కాళ్లపై తాము నిలబడగలరన్నది మహాత్ముడి మేలిమి సూచన. దశాబ్దాలుగా దాన్ని నిర్లక్ష్యం చేసిన పాలకుల పుణ్యమా అని దేశీయ యువశక్తి నీరుగారిపోతూ, నిరుద్యోగ భూత కబంధ హస్తాల్లో విలవిల్లాడుతోంది. సమగ్ర శిక్షా పథకం కింద దేశవ్యాప్తంగా 14 వేలకు పైగా పాఠశాలల్లో దాదాపు 16 లక్షల విద్యార్థులకు వృత్తివిద్యా బోధన కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్సభలో ప్రకటించింది. దేశీయంగా మొత్తం బడిపిల్లల సంఖ్య(పాతిక కోట్ల మందికి పైగానే)తో పోలిస్తే అది చాలా స్వల్పం. పాఠశాలల్లో వృత్తివిద్యలను సమధికంగా ప్రోత్సహిస్తూనే- డిగ్రీ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన 'జీవన్‌కౌశల్' ప్రణాళికను పూర్తిస్థాయిలో పట్టాలకు ఎక్కించాలి. 21వ శతాబ్ది నైపుణ్యాలైన సృజనాత్మకత, విమర్శ నాత్మక బుద్ధి కుశలత, సాంకేతిక ప్రజ్ఞ, సంభాషణ, సమస్యా పరిష్కార సామర్థ్యాలను విద్యార్థుల్లో ఇనుమడింపజేసేలా పాలకుల కార్యాచరణ పదునుతేలాలి. 2030 నాటికి 30 కోట్ల మంది భారతీయ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రైస్‌వాటర్‌కూపర్స్, యునిసెఫ్ ఇటీవల ముందుకొచ్చాయి. కనీస మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరతతో కునారిల్లుతున్న పాఠశాలల స్థితిగతులు సత్వరం మెరుగు పడితేనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పునాదులు పటిష్ఠ మవుతాయి. అంతర్జాతీయ శక్తిగా భారతదేశం వెలుగు లీనాలంటే- చదువుల్లో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టి, భావి తరాన్ని నిపుణ మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు ముందడుగు వేయాల్సిందే!

# సీఎం పర్యటన, జాబ్ మేళా ఏర్పాట్లపై
# మంత్రి అమర్‌నాథ్ సమీక్ష





విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ఈ నెల 28వ తారీఖున జిల్లాలో నిర్వహించే ముఖ్యమంత్రిల వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన, 23, 24వ తేదీలలో ఏయూలో నిర్వహించే జాబ్ మేళా నేపథ్యంలో విశాఖ పట్నం, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు డా. ఎ. మల్లిఖార్జున, రవి సుభాష్, అనకాపల్లి ఎస్పీ గౌతమి షాలిని, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మి షా, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ శుక్రవారం సాయంత్రం స్థానిక సర్క్యూట్ గెస్ట్ హౌసులో సమీక్ష నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచిం చారు. సమీక్షకు ముందు విశాఖ, అనకాపల్లి కలెక్టర్లు, జీవీఎంసీ కమిషనర్ పుష్ప గుచ్చాలు అందజేసిశుభాకంక్షలు తెలిపారు. సమావేశంలో పెందుర్తి ఎమ్మెల్యే అదిప్ రాజు, నెడ్కాప్ చైర్మన్ కె. కె. రాజు ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



యువతకు ఉపాధి లక్ష్యంగా విశాఖలో నిర్వహిస్తున్న జాబ్ మేళా ను పర్యవేక్షించేందుకు విశాఖపట్నం చేరుకున్న ఎంపీ విజయసాయిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి.

## కవి సమయం

### జీవితం

వర్తమానంలో జీవిస్తూ
భవిష్యత్తుకు పునాదులు వేసుకుంటూ
ఆశావహ దృక్పథంతో సాగడం ఆవశ్యం
ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు
ప్రణాళికలు, కార్యాచరణ, పట్టుదల,
క్రమశిక్షణ, ముందుచూపు అత్యావశ్యకం
మనోభావాలలో చైతన్యం
ఆలోచనలలో నూతనత్వం
ప్రవర్తనలో దివ్యత్వం
సంబంధిత రీతిలో ఆదర్శవంతమైన
నూతన నిర్ణయాల రూపకల్పన
భిన్నత్వంలో ఏకత్వం
జాతీయ సమగ్రత, సర్వజీవ సమానత్వం
ఉల్లాస, ఆనందభరితమైన జీవితం
అందరి లక్ష్యం, గమ్యం, ఆశయం

...కవితా రచన
సి.ప్రతాప్


## పంచాంగం

మాసం : ఫాల్గుణ; తిథి : సప్తమి ఉ.9.55 ఉత్తరాషాడ రా.10.09 ఉ.వ.7.11ల 8.41; రా.వ.1.55ల 3.26.

శనివారం 23-04-2022

a **మేషం** : విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్తం ధనం బాగా ఖర్చు చేస్తారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసు కోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది. b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవ టానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు. c **మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిర చరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పు దారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదురవుతుంది. d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి. f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. ఎప్పటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభ మవుతాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది. g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది. h **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగలవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది. i **ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకు తనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. j **మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవు తారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి. మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. k **కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. k **మీనం** :దైవ పుణ్య కార్య క్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి.

# షిర్డీ 'సాయిబాబా' జీవిత చరిత్ర



( గత తరువాయి)

పట్టి ఓడిపోయిన తరువాత బాబాలో చాలా మార్పు వచ్చింది. సూఫీ ఫకీరులలాగా మోకాళ్ళ వరకు ఉండే 'కఫనీ', తలకు టోపీలాగా చుట్టిన గుడ్డ ధరించడం మొదలుపెట్టారు. ఇలా ముస్లిం ఫకీరులా ఉండే బాబాకు స్థానిక హిందువులనుండి కొద్దిపాటి ప్రతిఘటన కూడా ఎదురయ్యింది.

1918లో తన మరణం వరకు సాయిబాబా షిరిడీలోనే ఉన్నారు. ఒక పాత మసీదును తన నివాసం చేసుకొన్నారు. యాచన అతని వృత్తి. మసీదులో ధునిని వెలిగించారు. అందులోనుండి విభూతిని తీసి తన దర్శనానికి వచ్చేవారికి పంచేవారు. అది తమకు రక్షణ ఇస్తుందని భక్తులు నమ్మేవారు. వచ్చిన వారికి ఉపదేశాలు, ధర్మ బోధలు చేసేవారు. చాలా మహత్తులు చూపించే వారని భక్తులు చెబుతారు. స్వయంగా వండి ప్రసాదాన్ని పంచేవారు. ఉత్సవాలలో పాల్గొనేవారు. ఒకోమారు విపరీతంగా కోపం చూపేవారు.

1910 తరువాత సాయిబాబా పేరు దేశమంతటా తెలిసింది. గొప్ప మహత్తులు చూపే సాదువనీ, లేదా అవతారమని విశ్వసించే భక్తులు పెక్కురు బాబా దర్శనానికి రాసాగారు.16 అక్టోబరు 15, 1918 మధ్యాహ్నం 2.30కి బాబా తన భక్తుని వడిలో మహా సమాధి చెందారు. ఆయన దేహం బూటెవాడలో ఖననం చేయబడింది. అక్కడే 'సమాధి మందిరం' నిర్మించబడింది.

### ముఖ్యమైన శిష్యులు

సాయిబాబా తన మార్గానికి, ఉపదేశాలకు చెందిన సంస్థాగత ఏర్పాట్లు ఏవీ చెయ్యలేదు. ప్రత్యేకించి తన శిష్యులు అని చెప్పుకొనే వ్యవస్థ కూడా ఏమీ లేదు. ఆయన అందరికీ చెందినవారు. సకోరీకి చెందిన ఉపాసనీ మహారాజ్, అహమ్మద్ నగర్‌కు చెందిన మెహర్ బాబా వంటి సాయిబాబా భక్తులు ప్రసిద్ధులయ్యారు.

శ్రీ సాయిబాబా జీవిత సమయంలో కొందరు భక్తులు ఆయనను సదా అంటిపెట్టుకొని ఉన్నారు **వారిలో ముఖ్యులు:** మహాల్సాపతి, హేమాండ్ పంతు, శ్యామా, తాత్యా.

### బోధనలు

మసీదు గొడకానుకొని ఉన్న సాయిబాబా, భక్తులతోడుగా తన దైనిక వ్యవహారాలలోను, బోధనలలోను సాయిబాబా హిందూమతానికి చెందిన సంప్రదాయాలనూ, ఇస్లాం సంప్రదాయాలనూ కూడా పాటించారు. నమాజ్ చదవడం, అల్-ఫతీహా మననం, ఖొరాన్ అధ్యయనం వంటి ఆచారాలను ప్రోత్సహించారు కాని చాలా ఇతర ఆచారాలను పాటించలేదు. ఆయన దుస్తులు కూడా సూఫీ ఫకీర్ తరహాలోనే ఉండేవి. మతం, కులం వంటి భేదాలపై ఆధారపడిన విద్వేషాలను పూర్తిగా వ్యతిరేకించారు. అలాగే సనాతన ఛాందస సంప్రదాయాలను, ఏ మతానివైనా గాని, ఖండించారు. తాను ఫకీరుగా ఉన్నా తన అనుయాయులను సామాన్య గృహస్థ జీవనం గడపమని చెప్పారు. ప్రార్థన, భగవన్నామస్మరణ, పుణ్యగ్రంధ పఠనం-వీటిని ప్రోత్సహించారు. ఖొరాన్ చదువమని ముస్లిములకూ, రామాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ స్తోత్రం వంటివి పారాయణం చేయమని హిందువులకూ ఉపదేశించారు. నీతి బద్ధమైన జీవనం గడపమనీ, ఇతరులను ప్రేమించి సహాయం చేయమనీ చెప్పారు. తన భక్తులకు రెండు ముఖ్యమైన లక్షణాలు అలవరచుకోమని పదేపదే చెప్పారు - అవి శ్రద్ధ (విశ్వాసం, భక్తి, దీక్ష), సబూరి (ఓర్పు, సాధన). నాస్తికత్వాన్ని తప్పు పట్టారు. అశ్రద్ధ చేయకుండా బాధ్యతలు నెరవేర్చాలనీ, వ్యామోహానికి లొంగకుండా తృప్తులు కావాలనీ ఉపదేశించారు. రెండు మతాల గ్రంధాలనూ సాయిబాబా ఆదరించి వ్యాఖ్యానించారు. వాటిపై ఆయనకు లోతైన పరిజ్ఞానం ఉందని ఆయనతో ఉన్నవారు చెప్పారు. హిందూ మత విషయాలపై బాబా వ్యాఖ్యానాలలో అద్వైతం, భక్తి అంశాలు కలగలిసి ఉండేవి. తన నివాస స్థానమైన మసీదుకు ద్వారకామాయి అని పేరు పెట్టుకున్నారు. భగవంతుడు అంతటా, అందరిలోనూ ఉన్నాడ నేది బాబా బోధనలలో ఒక ముఖ్యాంశం. సాయిబాబా ఉపదేశాలు ఇస్లామిక్ సిద్ధాంతాలకూ, ఉపనిషత్సూత్రాలకూ కూడా సరిపోతాయి. ఈ లోకం నశ్వరమనీ, భగవంతుడిచ్చే మోక్షమే శాశ్వతమనీ చెప్పారు. సాధనలో గురువు ప్రాముఖ్య తను గురించీ, గురువునే దేవుడిగా భావించమనీ పదేపదే చెప్పారు. పూర్వపు కర్మల కారణంగా వివిధ ఫలితాలు సంభవిస్తాయని కూడా చెప్పారు. సాయిబాబా రచించిన గ్రంధాలేవీ లేవు. సాయిబాబా బోధనలు మౌఖికంగానే శిష్యులకు లభించాయి. అవి పెద్ద పెద్ద ఉపన్యాసాలు కావు. సమయానుసారంగా చేసిన చిన్న చిన్న ఉపదేశాలు. తన వద్దకు దర్శనానికి వచ్చిన వారిని తరచు సాయిబాబా దక్షిణ అడుగుతుండేవాడు. అలా వచ్చిన ధనాన్ని పేదలకు పంచిపెట్టేవారు. మిగిలిన కొద్దిపాటి ధనంతో పుగాకు, -- **సశేషం** --

## సంకీర్తన

# పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎంఈఓ అమృత బాలామణి



భీమునిపట్నం(విజయభాను న్యూస్) : ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులలో చతుర్విధ ప్రక్రియలు,కనీస అభ్యసన సామర్థ్యాలను అల వర్చుకునే విధంగా పాఠశాలలో బోధన కొనసాగాలనీ భీముని పట్నం మండల విద్యాశాఖాధి కారిణి అమృత బాలా మణి తెలిపారు.

రాష్ట్ర ప్రభు త్వం ఎంపిక చేసిన తగరపు వలస జివిఎంసి ప్రాథమిక పాఠశాలలు సంత పేట, విల్సన్ పేట,జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,ఎంపిపి పాఠశాల, సిటీ నగర్ ,సిబిఎం హైస్కూల్ పాఠశాలలో 4,6,8 తరగతుల విద్యార్థు లుకు అభ్యసన సామర్థ్యాల పరీక్ష మదింపును పరీక్షా కేంద్రాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలల విద్యార్థు లుకు సమస్యలు ఏమైనా ఉంటే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ద్వారా తెలిపాలనీ చెప్పారు.

అనంతరం పరీక్ష జరిగిన విధానంను, ప్రక్రియను పరిశీలించారు.

# సత్యదేవుడ్ని దర్శించుకున్న

# మంత్రి వేణు గోపాలకృష్ణ దంపతులు



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని రాష్ట్ర సమాచార మరియు సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన.వేణు గోపాలకృష్ణ కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేయగా ఆలయ అధికారులు శ్రీ స్వామివారి శేష వస్త్రమును,ప్రసాదమును అందజేశారు.ఈ కార్యక్రమంలో స్దానిక సర్పంచి శెట్టిబత్తుల.కుమార్ రాజా మరియు స్దానిక వైసీపీ నాయకులు కొండపల్లి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

# 79వ వార్డు వైసిపి ఇంఛార్జి అప్పికొండ



పరవాడ (విజయభాను న్యూస్) : శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆధ్వ ర్యంలో గాజువాక నియోజకవర్గం అభివృధి పనులలో భాగంగా 79వ వార్డు గాజువాక నియో జకవర్గం పరిధిలో గల వేపచెట్టు జంక్షన్ నుంచి శనివాడ వెళ్ళే రోడ్ ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎం ఎల్ ఏ తిప్పల నాగిరెడ్డి , గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి దృష్టికి 79వ వార్డు వైసిపి ఇంచార్జి అప్పికొండ మహలక్ష్మి నాయుడు తీసుకొని వెళ్లగా వెంటనే ఎం ఎల్ ఏ నాగిరెడ్డి స్పందంచి ఈ రోడ్ పనులకు సుమారు 40 లక్షల రూపాయలు నిధులు కేటాయించడం జరిగింది.ఈ సందర్భంగా రోడ్ పనులకు నేడు సాయంత్రం 4 గంటలకు వేపచెట్టు జంక్షన్ దగ్గర శంఖుస్థాపన చేయుడం జరుగుతుంది అని వైసిపి ఇంచార్జి అప్పికొండ మహలక్ష్మినాయుడు తెలిపారు.

కావున ఈ కార్యక్రమంలో వార్డులో గల వైసిపినాయకులు, ప్రజలు పాల్గోనీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలానీ కోరారు.

# రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజని ని

# మర్యాద పూర్వకంగా కలిసిన వార్డ్ కార్పొరేటర్ లావణ్య



గాజువాక (విజయభాను న్యూస్): విశాఖపట్నం ఇంచార్జి మంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనిని మంగళగిరిలో మంత్రి ఆఫీస్ లో 58 వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందల లావణ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా మంత్రి ని శాలువా తో సత్కరించారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాలని, విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంత అభిరుద్దికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 58 వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ,జగన్నాధం పాల్గొన్నారు.

# వైయస్సార్ సున్నా వడ్డీ పథకం కింద

# రూ. నాలుగు కోట్లు విడుదల - లక్షా 28 వేల మందికి లబ్ధి

అల్లూరిజిల్లా (విజయభాను) పాడేరు:వైయస్ఆర్ సున్నా వడ్డీ పథకం కింద మూడవ విడతలో భాగంగా సీతారామరాజు జిల్లాకు చెందిన 12,087 ఎస్ హెచ్ జిల నుండి 1,28,201 మందికి లబ్ధి చేకూరిందని జిల్లా పరిషత్ చైర్పర్సన్ జె సుభద్ర, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎమ్మెల్యే కె. భాగ్యలక్ష్మి వెల్లడించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒంగోలు నుండి వైయస్ఆర్ సున్నా వడ్డీ పథకం మూడవ విడత కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్సింగ్ విధానంలో లబ్ధిదారులు తోపాటు జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర, జిల్లా కలెక్టర్ కుమార్ సుమిత్ కుమార్, పాడేరు అరకు శాసనసభ్యులు కె.భాగ్యలక్ష్మి, చెట్టి. ఫాల్గుణ ట్రైకార్ ఛైర్మన్ సతక బుల్లి బాబు ఎస్ హెచ్ జి సభ్యులు వీక్షించారు.జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, వైయస్ఆర్ సున్నా వడ్డీ పథకం లో భాగంగా మూడవ విడత రూ.1261 కోట్లు విడుదల చేయడం జరిగిందని ఒక కోటి రెండు లక్షల మందికిపైగా లబ్ధి చేకూరిందని తెలిపారు. 2020లో మొదటి విడతగా 1258 కోట్లు, 2020లో రెండవ విడతగా 1100 కోట్లు కలిపి మూడేళ్లలో మూడు వేల ఆరు వందల కోట్లు అందజేశామన్నారు. గత ప్రభుత్వ చర్యల వల్ల 18.36 శాతం స్వయం సహాయక సంఘాలు దిగజారిపోయారు దిగజారిపోయాయని , ప్రస్తుతము ఆ సంఘాలన్నీ పొందుతూ ఉన్నాయన కేవలం 0.73 శాతం మాత్రమే పుంజుకోవలసి ఉందన్నారు. అదేవిధంగా వైయస్సార్ చేయూత, వైఎస్సార్ రైతు భరోసా, వైయస్సార్ ఇల్లు కేటాయింపు, అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, వైయస్సార్ పెన్షన్, జగనన్న గోరుముద్దలు, వైయస్సార్ ఆరోగ్యశ్రీ తదితర పథకాల గురించి ముఖ్యమంత్రి వివరించారు. ఎటువంటి లంచాలు, ఆలస్యం, వివక్ష లేకుండా అన్ని పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు.ముఖ్యమంత్రి సందేశం అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లాలోగల 12,087 ఎస్ హెచ్ జిల నుండి 1,28,201 మందికి లబ్ధి చేకూరుస్తూ నాలుగు కోట్ల 5 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. అందులో అరకు నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల్లో 3098 గ్రూపులలోని 35,071 మందికి రూ. 62 లక్షలు, పాడేరు నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల్లోని 2658 గ్రూపులలోని 29,631 మందికి రూ. 83 లక్షలు, రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన 11 మండలాల్లోని 6331 గ్రూపులలోని 63499 మందికి రూ. 2.6 కోట్ల తో లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సున్నా వడ్డీ పథకం క్రింద రుణాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవడం వీడిని ఆదేశించారు.అదేవిధంగా లబ్ధిదారులతో మాట్లాడి, వారి వార సాధకబాధకాలు తెలుసుకున్నారు. ప్రతి గ్రూపులోని సభ్యులు ఇతర గ్రూపులను ప్రోత్సహించే విధంగా వారి వారి కాళ్లపై వారు నిలబడి సాధికారత సాధించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా హుకుంపేట కు చెందిన మజ్జి పార్వతి మాట్లాడుతూ వారి ఇంట్లో వారి అత్తకు అమ్మకు పెన్షన్ అందుతుందని, ఇద్దరు అబ్బాయిలకు జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన అందుతున్నాయని, రైతు భరోసా కింద తనకు కూడా పోడు భూమికి సైతం లబ్ధి చేకూరిందని ఆనంద వ్యక్తపరిచారు.

ముంచంగిపుట్టుకి చెందిన సిహెచ్ దుర్గాదేవి మాట్లాడుతూ కూరగాయల వ్యాపారం చేస్తున్నానని, నా జీవితం సాఫీగా సాగిపోతుందని, వైయస్ఆర్ సున్నా వడ్డీ పథకం ఆసరాగా నిలిచిందని తెలిపారు.



# రైతుభరోసా అమ్మఒడి...వంటి ప్రభుత్వ పథకాలకు నోచుకోని

# వందలాది ఆదివాసీ గిరిజన కుటుంబలు...








అల్లూరు జిల్లా, (విజయభాను) పాడేరు. : రైతుభరోసా అమ్మఒడి...వంటి ప్రభుత్వ పథకాలకు నోచుకోని వందలాది ఆదివాసీ గిరిజన కుటుంబలు... ముంచంగిపుట్టు మండలము మారుమూల బాబూశాల పంచాయతీ లో టీడీపీ పర్యటన చేసింది నమ్మలేని నిజాలు వెలుగు లోకి వచ్చాయి... వైస్సార్సీపీ ప్రభుత్వం అర్భటంగా చెప్పుకోంటున్నా ప్రభుత్వ పథకాలు ఆది వాసి వందలాది మందికి అందటం లేదని ప్రజలు తమ దృష్టికి తీసుకొని వచ్చారని నాయకులు అన్నారు రైతుభరోసా అమ్మఒడి చేయూత వంటి పథకాలు వైస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఒక్కసారి కూడా నోచుకోని వారు వందల్లో ఉన్నారని ప్రజలు నాయకుల దృష్టిలో తీసుకొచ్చారు... వైస్సార్సీపీ ప్రభుత్వం అర్భటంగా చెప్పుకోవటం సిగ్గుచేటని ఆరుకు పార్లమెంట్ ఆర్గనైజషన్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు అన్నారు మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు... పెరిగిన నిత్యావసర సరుకులు బస్సు చార్జీలు కరంట్ చార్జీలు పెట్రోల్ డిజిల్ ధరలు ఆకాశాన అంటుతున్నాయని తక్షణమే ధరలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు బాబూశాల పంచాయతి మొండిగుమ్మ లో పార్టీ ఆదేశాలు మేరకు బాదుడే బాదుడు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో...పార్టీ సీనియర్ నాయకులు నీలకంఠం పాత్రో చిరంజీవి భగత్ నరేష్ బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# మన బడి - నాడు నేడు పాఠశాలలను పర్యవేక్షించిన

# మండల అధికారులు







అనంతగిరి, (విజయబాను న్యూస్) అల్లూరి సీతారామరాజు జిల్లా లిగౌరవ కలెక్టర్ సుమిత్ కుమార్ గారులి టెలి కాన్ఫరేన్స్ ఇచ్చిన సూచనల మేరకు...... అనంతగిరి మండల అధికారు బృందం శ్రీ. వి.నగేష్లి, శ్రీ నాగభూషణ్లి,మండల లివిద్యాశాఖాధికారి శ్రీ ఎల్.బి.వెంకట రావు గారులి కలిసి లికాశీపట్నం, అనంతగిరి, నిమ్మలపాడు,దిగువ శోనభ,కాంగుపుట్,డొంకాయిపుట్లి పాఠశాలలను పర్యవేక్షించి అయా గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు తల్లిదండ్రుల కమిటీ, అయా గ్రామస్థులతో క్రింది వియాలపై చర్చించడం జరిగింది.

1) ప్రధానోపాధ్యాయులు అందరూ బ్యాంకు ఎకౌంటు ఖాతాను వెంటనే ప్రారంభించాలి. 2) నేడు ఫోటోలు అప్లోడు చేయాలి.

3) స్దల పరిశీలన చేసి గ్రామస్థులు స్థలాలను ఇచ్చే విధంగా ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మొదలగు వారు పాల్గొన్నారు.

# వనదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం (విజయభాను న్యూస్): కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహిం చారు.ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం,అమ్మవారికి మూల,మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను చల్లపల్లి .ప్రసాద్ శర్మ, చిట్టెం. వాసు,కూచిభట్ల .ప్రసాద్ ,చిట్టెం.నగేష్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

# భీమాకార్డ్ లు అందజేత



భీమునిపట్నం(విజయభాను న్యూస్) :: భీమిలి నియోజక వర్గం ఆనందపురం మండలం వేములవలస లో ఆసంఘటిత కార్మికులకు ఈ శ్రమ పథకంలో పేరులు నమోదు శిబిరం ఏర్పాటు చేశారు. గురు వారం నమోదు కేంద్రం వద్ద కార్మికులు చెల్లించ వలిసిన మొత్తం రుసుమును మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషన్ కుమారుడు టిడిపి లీడర్ వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర రావు చెల్లించారు.

16 ఏళ్ల నుంచి 59 సంవత్సరాల వరకు ఉన్న ఆసంఘటిత కార్మికులకు సుమారు రెండు వందల మంది నమోదు చేకున్నారని నిర్వాహకులు తెలిపారు. అందులో వందమంది కి కార్మికులకు భీమా కార్డ్ లను వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వరరావు అందజేశారు.

# ఎంపీడీఓ కు ఏపీటీఎఫ్ ఉపాధ్యాయుల ఘన సన్మానం



సబ్బవరం (విజయభాను న్యూస్) : స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. రమేష్ నాయుడు ను మండల ఎ పి టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం శుక్రవారం ఘనంగా సన్మానించారు.మండలానికి వివిధ శాఖల సమన్వయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టి వరుసగా రెండో పర్యాయం డీన్ దయల్ ఉపాధ్యాయ స్వశక్తి సమ్మన్ అవార్డు జాతీయ స్థాయిలో పొందిన ఎంపీడీఓ ను ఉపాధ్యా యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎ పి టి ఎఫ్ మండల శాఖ అధ్య క్షులు ఎస్. జగన్మోహన్ మాట్లాడుతూ ఉపాధ్యా యుల సమస్యలను తీర్చడంతో పాటు వారి సంక్షేమానికి నిస్వార్థం తో కృషి చేసిన ఎంపీడీఓ రమేష్ నాయుడు అభినంద నీయులన్నారు. తనకు జరిగిన సన్మానానికి ఎంపీడీఓ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపీటీఎఫ్ మండల శాఖ కార్యదర్శి రాజశేఖర్, కరుణాకర్, హేమంత అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 61వ వార్డు మల్కాపురంలో జోన్ - 5 జెడ్సీ ఎం మల్లయ్యనాయుడు ఆకస్మిక పర్యటన



గాజువాక :( విజయభాను న్యూస్ ): పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 61వార్డులో జీవీఎంసీ జోన్ 5 జెడ్ సి శుక్రవారం ఆకస్మిక పర్యటన చేసారు . ప్రధానంగా పారిశుధ్య పనితీరు పై అరా తీశారు . అంతే కాకుండా ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు విక్రయిస్తున్న దుకాణాలకు జరిమానా విధింపు. శానిటేషన్ పనులు సక్రమంగా జరుగక పోవడంతో శానిటేషన్ అధికారులకు, సిబ్బందికి వార్నింగ్ ఇచ్చారు. పద్దతి మార్చుకోకపోతే వేటు తప్పదని హెచ్చరిక జారీచేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇనిస్పెక్టర్ శ్రీనివాస్ పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం 40వ వార్డులో పర్యటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎంపిక



**విశాఖపట్నం, విజయభాను న్యూస్** : విశాఖపట్నం రీజియన్ పరిధిలో మద్దిల పాలెం సిటీ డిపో వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (45/2020) నూతన కార్యవర్గం గురువారం ఎంపిక చేశారు. ఈ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి గా వై.వి.ఎస్.ఎ. రాజు, పి.చిన్న ఎన్నికయ్యారు. ఈ కమిటీని ఉప ప్రధాన కార్యదర్శి జి.పి.రావు డిపో మేనేజర్ ఎన్. అరుణ కుమారికి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షుడు ఎ.వి.వి.ఎస్. నారాయణ, రీజినల్ కోశాధి కారి అప్పలరెడ్డి, సభ్యులు ఎస్.ఎ.రావు, ఆర్.జె.రాజు తదితరులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు పలు సమస్యలు పై డిపో మేనేజర్ అరుణకుమారి తో చర్చించగా ఆమె సానుకూలంగా స్పందిం చారు.

## 200 లీటర్లు నాటు సారా పులుపులు ధ్వంసం



దేవరాపల్లి, (విజయభాను న్యూస్ ) : 200 లీటర్లు నాటు సారా పులుపులు ధ్వంసం చేసినట్లు ఎస్ఐ పీ. సింహాచలం తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు తన సిబ్బంది బి. దేముడు, ప్రసాద్ ల సహకారం తో మండలంలోని ఏ. కొత్తపల్లి పంచాయితీ శివారు లో నాటుసారా బట్టీలు ఉన్నాయని సమాచారం రావడం తో వెళ్లి 200 లీటర్లు నాటు సారా పులుపులు ధ్వంసం చేశామన్నారు.

# 'పోలవరం'లో ఐఐటీ నిపుణుల బృందం పరిశీలన

పోలవరం: ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్టును ఢిల్లీ ఐఐటీ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజు నేతృత్వంలో 14 మంది ఐఐటీ, జియాలజిస్టుల నిపుణుల బృందం శుక్రవారం పరిశీలించింది. ఈ బృందం ఎగువ కాపర్డ్యామ్ గ్యాప్ 1, 2, పనులు, స్పిల్‌వే అప్రోచ్ చానల్‌లో డివాల్ పనులు, గ్యాప్-1లో రింగ్ బండ్ పనులు, ఎర్త్‌కం రాక్‌ఫిల్‌డ్యాంలో గత రెండేళ్లలో వచ్చిన వరదలకు దెబ్బతిన్న డయా ఫ్రంవాల్‌లను పరిశీలించారు. వీరికి ఎస్‌ఈ నరసింహారావు, ఎస్‌ఈ సుధాకర్‌బాబు, ఈఈ మల్లికార్జునరావు వివరాలు తెలిపారు.

శనివారం ధవళేశ్వరం ప్రాజెక్టు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశంలో వివరాలు వెల్లడిస్తారని జలనవరుల శాఖ అధికారులు తెలిపారు.

# మాట తప్పను మడం తిప్పను అన్నారుగా ఏది?

## అనంతగిరి జనసేన పార్టీ మండల అధ్యక్షులు..మురళి

అనంతగిరి విజయభాను న్యూస్,

1) 45 సంవత్సరాలకే మహిళలకు ఇస్తానన్న పింఛను ఎక్కడ ?

2) కేంద్రంతో సంబంధం లేకుండా రైతు భరోసా కింద ఇస్తానన్న రు,12,500 లు, ఎక్కడ ?

3) రెండేళ్లలో పూర్తి చేస్తానన్న కడప ఉక్కుపరిశ్రమ ఎక్కడ ?

4) రేషన్ లో సన్న బియ్యం పంపిణీ చేస్తానన్న హామీ ఎక్కడ ?

5) వారంలో మీ ఇంటికి నడుచుకుంటూ వస్తుందన్న రేషన్ కార్డు ఎక్కడ ?

6) వారంలో రద్దు చేస్తానన్న సిపిఎస్ ఎక్కడ ?

7) కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా ఇస్తానన్న అమ్మ ఒడి పథకం ఎక్కడ ?

8) 25 లక్షల ఇళ్లు కట్టిస్తామన్న హామీ ఎక్కడ ?

9) అధికారంలోకి వచ్చిన వెంటనే చేస్తానన్న కాంట్రాక్టు ఉద్యోగాల పర్మినెంట్ ఎక్కడ?

10) అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తానన్న 3,000 పింఛన్ ఎక్కడ.?

11) ప్రమాణ స్వీకారం రోజు ప్రతి సంవత్సరం పెంచుతూపోతానన్న 250/- పింఛను ఎక్కడ ?

12) పరుగులు పెట్టిస్తానన్న పోలవరం, అమరావతి ఎక్కడ ?

13) తితిలి తుఫాను బాధితులకు ఇస్తానన్న నష్ట పరిహారం ఎక్కడ ? బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తానన్న 50 రోజుల పర్యటన ఎక్కడ ?

14) ప్రతి సంవత్సరం జనవరిలో విడుదల చేస్తానన్న ఉద్యోగ క్యాలెండర్ ఎక్కడ ?

15 ) అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే తీస్తానన్న మెగా డీఎస్సీ ఎక్కడ ?

16) రైతులకు వేయిస్తానన్న ఉచిత బోర్లు ఎక్కడ ?

17) అన్నా క్యాంటీన్ల అవినీతిని బయట పెట్టి 3 నెలల్లో ప్రారంభిస్తానన్న రాజన్న క్యాంటీన్ లు ఎక్కడ ?

18) ప్రతిపక్షంలో ఉండగా ప్రచారం చేసిన చంద్రబాబుపై ఆరు లక్షల కోట్ల అవినీతి ఎక్కడ ?

19) అగ్రిగోల్డ్ బాధితులకు మొదటి సంవత్సరమే ఇస్తానన్న 1,150 కోట్లు ఎక్కడ ?

20) కరోనా బాధితులకు ఇస్తానన్న 2000 సహాయం ఎక్కడ ? మరణించిన వారి అంత్యక్రియలకు ఇస్తానన్న 15,000 ఎక్కడ ?

21) ప్రతిపక్షంలో ఉండగా టీడీపీ పై చేసిన ఆరోపణలు,
అమరావతి, పోలవరంలో అవినీతి ఎక్కడ

22) మీ తండ్రిని చంపాడన్న రిలయన్స్ అధినేత ఎక్కడ ?

23) కేంద్రం మెడలు వంచి సాధిస్తానున్న ప్రత్యేక హోదా ఎక్కడ ?

24) రైతులకోసం చేస్తానన్న 3వేలకోట్లతో ధరల స్థిరీకరణనిధి ఎక్కడ?

25) ప్రతి లీటరు పాలకు అదనంగా ఇస్తానన్న 4 రూపాయలు ఎక్కడ ?

26) ప్రతిపక్షం నుంచి వచ్చేవారిని రాజీనామా చేయించి తీసుకుంటానన్న హామీ ఎక్కడ ?

27) ప్రమాదాల వల్ల మరణించిన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని నాడు డిమాండ్ చేసిన కోటి రూపాయల పరిహారం ఎక్కడ ?

28) తెలంగాణ కెసిఆర్ తో కలిసి సాధిస్తానన్న ప్రత్యేక హోదా ఎక్కడ ?

29) బాబాయ్ హత్య కేసులో నాడు డిమాండ్ చేసిన సిబిఐవిచారణ ఎక్కడ?

పై వాటికీ సమాధానం చెప్పకుండా ...ఓట్లు ఎలా అడుగుతారని జనసేన మండలపార్టీ అధ్యక్షుడు మురళీ వైసీపీ పార్టీని నిలదీస్తున్నారు.

## అసోసియేషన్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేషనల్ కౌన్సిల్ మీటింగ్








**విశాఖపట్నం, విజయభాను న్యూస్** : ఇటీవల జరిగిన జైపూర్ , కొరాపుట్ జిల్లా ఒడిస్సా రాష్ట్రం లో అసోసియేషన్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేషనల్ కౌన్సిల్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఒడిశా రాష్ట్రం కాంగ్రెస్ ఎంపీ సప్తగిరి శంకర్ ఉల్లక, జైపూర్ ఎమ్మెల్యే ,ఒడిస్సా సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శరత్ పాలిట , జాతీయ ప్రధాన కార్యదర్శి శంకర్ కటెర పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం ఎం పీ ,మాట్లాడుతూ దశ దిశ మారాలంటే పాత్రికేయుల రాతపై ఆధారపడి ఉంటుం దని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వార్తల ఉంటూ ప్రతి సమస్యను ప్రభుత్వానికి తెలిసేలా కృషి చేస్తున్న పాత్రికేయుల సంక్షేమం ప్రభుత్వాని దేనని అన్నారు అలాంటి పాత్రికేయుల సమస్యలు పరిష్కరించే దిశగా రానున్న లోక్సభ సమావేశాల్లో సమస్యలపై ప్రశ్నిస్తాం అని హామీ ఇచ్చారు జర్నలిస్ట్ కుటుంబాలకు హెల్త్ ప్రీమియం ప్రభుత్వాలే చెల్లించేలా చిన్న పత్రికల మనుగడ కోసం ప్రకటనలు ఇచ్చి తోడ్పాటు కల్పించాలని ప్రతి జర్నలిస్టు 60 సంవత్సరాల వయసు మళ్లిన తర్వాత పెక్షన్ రూపంలో వాళ్ళు చేస్తున్న సర్వీస్ గుర్తించి ఆర్థికంగా ఆదుకునే బాధ్యత ప్రభుత్వాలకి ఎంతైనా ఉందని ఆ విషయాన్ని ప్రభుత్వానికి తెలిసేలా సమావేశంలో మాట్లాతనని హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి.కమల్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర లో జర్నలిస్టుల పై జరుగుతున్న విషయాలు, పడుతున్న ఇబ్బందులు అలాగే అక్రిడేషన్ మరియు 142 జీవో సమస్యలపై వివరించడం జరిగింది, ఈ సమస్య గురించి ఢిల్లీలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లో మన సంస్థ తరుపున ఉన్న వ్యక్తులతో పరిష్కారానికై ప్రెస్ కౌన్సిల్ లో చర్చించాలని కోరారు,ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి అసోసియేషన్ సభ్యులు ఎంపీ శాలువాతో సన్మానం చేశారు, కార్యాచరణలో భాగంగా మొల్లి. కమల్ కుమార్ కు ఆ రాష్ట్ర జ్ఞాపికను ప్రముఖులు చేతుల మీదగా అందజేశారు, ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి ఎడిటర్స్ సుమారు 200 మంది పాల్గొన్నారు

## దేవరాపల్లి మండలం సర్వేర్ గా జగదీష్

దేవరాపల్లి, (విజయభాను న్యూస్ ) : మండల సర్వేయర్ గా బేతా జగదీష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన సర్వేర్ పి.నరసింహమూర్తి ఈ విధుల నుంచి వేరే చోటుకు బదిలీ కావడంతో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా టాస్కోఫర్స్ 2018 బ్యాచ్ కు చెందిన జగదీష్ ను మండల సర్వేర్ బాధ్యతలు చేపట్టినట్లు తహశీల్దార్ జె. రమేష్ బాబు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జగదీష్ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సచివాలయంలో పనిచేస్తున్న సర్వేలు అనుసంధానం చేసుకుంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్వేను మండలంలో వేగవంతంగా జరిగేలా పని చేస్తామని ఆయన అన్నారు.


## బాధితురాలికి ధైర్యం చెప్పేందుకు వెళ్తే టీడీపీ దౌర్జన్యం చేసింది : వాసిరెడ్డి పద్మ



విజయవాడ: విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితురాలిని వాసిరెడ్డి పద్మ పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. అయితే అత్యాచార బాధితురాలిని పరామర్శించడానికి వెళ్తే.. టీడీపీ దౌర్జన్యానికి పాల్పడిందని వాసిరెడ్డి పద్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితురాలికి ధైర్యం చెప్పేందుకు ఆసుపత్రికి వస్తే టీడీపీ చిల్లర రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. మహిళల పట్ల రాజకీయం చేయడానికి మీకు సిగ్గు అనిపించడం లేదా అని ప్రశ్నించారు. మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌పై బెదిరించే స్థాయికి చంద్రబాబు దిగజారనని విమర్శించారు. తనపై దాడికి దిగిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. 'నేను ఆసుపత్రికి వచ్చే సరికి తెలుగు దేశం నాయకులు ఆసుపత్రి ముందు మోహరించి ఉన్నారు. టీడీపీ నాయకుడు చంద్రబాబు నాయుడు ఆసుపత్రికి వస్తున్నాడని నన్ను వెళ్లడానికి వీళ్లేదని అడ్డుకోవడమే కాదు, వాసిరెడ్డి పద్మ గో బ్యాక్ అంటూ గొడవ చేశారు. అయినా నేను ఆసుపత్రి వద్ద రాజకీయాలు చేయడం సరికాదని సీరియస్ వార్నింగ్ ఇచ్చాను. టీడీపీ నేతలను నెట్టుకుంటూ, వారి నుంచి తప్పించుకొని లోపలికి అడుగుపెట్టాను. ఆ తరువాత కూడా టీడీపీ కార్యకర్తలు దాదాపు 50 మంది గలాటా సృష్టించారు. అయినా కూడా సంయమనం పాటించా. బాధితురాలితో మాట్లాడుతుండగా బోండా ఉమా అడ్డుకునే ప్రయత్నం చేశారు. నాతో చాలా అనుచితంగా ప్రవర్తించారు. చంద్రబాబు సైతం విచక్షణ మరిచి బెదిరించే ప్రయత్నం చేశారు. ఆయన సమక్షంలోనే టీడీపీ మహిళా నేతలు నాపై వేలు చూపిస్తూ దౌర్జన్యానికి దిగారు. చంద్రబాబు అందరినీ రెచ్చగెడుతున్నారు. మహిళా నాయకుల పట్ల గౌరవం లేకుండా ప్రవర్తిస్తున్నారని మండిపడిన వాసిరెడ్డి పద్మ, బొండా ఉమాపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానన్నారు.

# నా భుజంలో ఉన్నది భారత్ టీకా

## : బ్రిటన్ ప్రధాని నరేంద్ర మోదీతో బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ ద్వైపాక్షిక చర్చలు



దిల్లీ: కరోనా వ్యాక్సిన్ పంపిణీలో భారత్ చేస్తోన్న ప్రయత్నాలను బ్రిటన్ ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ ప్రశంసించారు. ఈ సందర్భంగా తాను కూడా భారత్ తయారు చేసిన వ్యాక్సిన్ తీసుకున్నానన్న ఆయన.. అది తనను సురక్షితంగా ఉంచుతోందన్నారు. ఈ విషయంలో భారత్‌కు ధన్యవాదాలు చెప్పిన జాన్సన్.. ప్రపంచ ఫార్మసీగా భారత్ ఎదుగుతోందని కొనియాడారు. భారత పర్యటనలో ఉన్న బ్రిటన్ ప్రధాని బోరిస్ దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం ఆ వివరాలను మీడియాతో పంచుకున్న ఇరువురు నేతలు.. భారత్, బ్రిటన్ దేశాలు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై కసరత్తు చేస్తున్నాయని చెప్పారు. వీటితోపాటు రక్షణ, భద్రతా రంగాల్లో పలు విషయాలపై అంగీకారానికి వచ్చినట్లు ఇద్దరు ప్రధానులు పేర్కొన్నారు.

### స్వేచ్ఛా వాణిజ్యంపై ముందడుగు

'వివిధ రంగాల్లో ఇరు దేశాల దృఢమైన సంబంధాల్లో భాగంగా 2030 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాలపై సమీక్ష జరిపాం. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలకు సంబంధించిన చర్చల్లో మంచి పురోగతి కనిపిస్తోంది. వీటిని ఈ ఏడాది చివరి నాటికి ముగించేందుకు కృషి చేయాలని నిర్ణయించాం. ఇండో-పసిఫిక్ ప్రాంతంలోనూ స్వేచ్ఛాయుత, దాపరికం లేని, కలుపుకొనిపోయేతత్వంతో నిబంధనలకు లోబడి వాణిజ్యం చేసే ఆవశ్యకతను నొక్కిచెప్పాం. అన్ని దేశాల ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారానికి సంబంధించిన ప్రాముఖ్యతను ప్రధానంగా చర్చించాం. ఇదే సమయంలో శాంతియుత, సుస్థిర అఫ్గానిస్థాన్‌కు మా మద్దతు ఇస్తున్నాం' అని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

### సచిన్, అమితాబ్‌లా అనిపించింది..

ద్వైపాక్షిక చర్చలపై మాట్లాడిన బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్.. 'తాము అద్భుతమైన చర్చలు జరిపాం. ఇరుదేశాల సంబంధాలను ఇవి మరింత బలోపేతం చేస్తాయి. రక్షణ, భద్రతా రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యంలో పలు ఒప్పందాలు చేసుకున్నాం' అని వివరించారు. అంతకుముందు రాష్ట్రపతి భవన్‌లో జరిగిన 'గార్డ్ ఆఫ్ హానర్' స్వీకరించిన బోరిస్ జాన్సన్.. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలైన భారత్-బ్రిటన్‌ల స్నేహబంధం అత్యంత పురాతనమైనదన్నారు. గతంలో ఎన్నడూ లేనంత దృఢంగా ఇరు దేశాల సంబంధాలు ఉన్నాయన్న ఆయన.. తనకు భారత్‌లో లభించిన ఆదరణ ప్రపంచంలో ఇంకెక్కడా లభించలేదన్నారు. భారీ హోర్డింగులతో తనకు ఘన స్వాగతం పలికిన తీరు చూసి.. సచిన్ తెందుల్కర్, అమితాబ్ బచ్చన్‌లా అనిపించిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపిన బోరిస్.. మోదీ తనకు ప్రత్యేక మిత్రుడంటూ అభివర్ణించారు.

# ఏబీ వెంకటేశ్వరరావుకు ఊరట..

## సస్పెన్షన్ రద్దు చేసిన సుప్రీంకోర్టు



దిల్లీ: సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు(ఏబీవీ)కు ఊరట లభించింది. ఏపీ ప్రభుత్వం ఆయనపై విధించిన సస్పెన్షన్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్(ఎస్ఎల్‌పీ)ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. రెండేళ్లకు మించి సస్పెన్షన్ కొనసాగించడం కుదరదని పేర్కొంది. ఏబీవీని మళ్లీ సర్వీసులోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు జస్టిస్ ఏ.ఎం.ఖన్విల్కర్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్ ఎత్తివేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2020 మే 22న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ ఏ.ఎం.ఖన్విల్కర్, జస్టిస్ అభయ్ ఎస్.ఓకా, జస్టిస్ సి.టి.రవికుమార్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం నేడు కూడా విచారణ కొనసాగిస్తూ తుదితీర్పు వెలువరించింది. జరిగిన విచారణలో రెండేళ్లకు మించి సస్పెన్షన్ చేయకూడదన్న నిబంధనలను పరిశీలించాలని సుప్రీం ధర్మాసనం ఏపీ ప్రభుత్వం తరఫు న్యాయవాదికి సూచించింది. రెండేళ్ల తర్వాత సస్పెన్షన్ కొనసాగించాలన్న వాదనలకు ఆధారాలు, నివేదికను శుక్రవారం లోపు సమర్పించాలని ఆదేశించింది.

### అప్పటి నుంచే అన్ని ప్రయోజనాలు వర్తిస్తాయి..

ఈ నేపథ్యంలో శుక్రవారం కూడా ధర్మాసనం విచారణ కొనసాగించింది. శుక్రవారం సమర్పించిన నివేదికలో స్పష్టమైన వివరాలు లేకపోవడంతో మరికొంత సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరగా.. సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఇప్పటికే ఏబీవీ సస్పెన్షన్‌పై రెండేళ్ల కాలపరిమితి పూర్తికావడం.. ఈ విషయంలో కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం రాసిన లేఖ చెల్లుబాటు కాదని తేలడం, స్పష్టమైన ఆధారాలు లేకపోవడంతో సస్పెన్షన్ రద్దయినట్లు ఉత్తర్వులు జారీ చేసింది. రెండేళ్ల సస్పెన్షన్ 2022 ఫిబ్రవరి 7తో ముగిసిందని.. ఆ తర్వాత రోజు నుంచి ఏబీ వెంకటేశ్వరరావుకు అన్ని రకాల ప్రయోజనాలు వర్తిస్తాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

### అసలేం జరిగిందంటే...

సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు సర్వీస్ నిబంధనలు అతిక్రమించి నిర్ణయాలు తీసుకోవటంపై అప్పట్లో ఏపీ ప్రభుత్వం ఆయనను విధుల్లోంచి తొలగించింది. భద్రతా ఉపకరణాలు కొనుగోలులో అతిక్రమణలు జరిగాయని, ప్రజాప్రయోజనాలరీత్యా ఆయనపై సస్పెన్షన్ వేటు వేసినట్లు ప్రభ్నుత్వం ఉత్తర్వుల్లో వెల్లడించింది. సస్పెన్షన్‌కు గురైన ఏబీ వెంకటేశ్వరరావు 1989 ఐపీఎస్ బ్యాచ్ అధికారి. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేశారు.

# మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం జగన్

## - డ్వాక్రా అక్కచెల్లెమ్మలతో భారీ ర్యాలీ నిర్వహించిన కెకె రాజు

అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడంతో పాటుగా మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజు పేర్కొన్నారు..డ్వాక్రా అక్కచెళ్ళమ్మలకు సున్న వడ్డీ పథకంపై హర్షం వ్యక్తం చేస్తూ సిద్ధార్థ సేవా సంఘం గ్రామ అధ్యక్షులు కొప్పల చంటి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న కె.కె.రాజు ధర్మా నగర్ ప్రాంతంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అక్కడి నుండి ర్యాలీగా వెళ్లి దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకున్నారని దానికనుగుణంగా నేడు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.వైసిపి అధికారం చేపట్టిన మూడు సంవత్సరాలనుండి డ్వాక్రా మహిళలకు సుమారు పన్నెండు వందల కోట్ల రూపాయలను డ్వాక్రా మహిళల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో డ్వాక్రా మహిళలకు 3 వందల 80 కోట్ల రూపాయలు మాత్రమే మంజూరు చేస్తే వైసీపీ ప్రభుత్వం మహిళకు 3 వేల 5 వందల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళా సాధికారత, మహిళా అభ్యున్నతికి పాటు పడుతున్నారని ఈ క్రమంలో జగన్ చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రజల ప్రయోజనాల గురించి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పని చేస్తుంటే చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను నిలిపివేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.సంక్షేమ పథకాలను అడ్డుకునేందుకు తనకు అనుకూలంగా ఉన్న పత్రిక ను వాడుకుంటూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తే మన రాష్ట్రం శ్రీలంకల మారుతుందని చంద్రబాబు దుష్ప్రచారం చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. ముఖ్యంగా పెట్టుబడులను సైతం భయబ్రాంతులకు గురి చేస్తూ అభివృద్ధిని అడ్డుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు.టిడిపి నాయకులకు 2019లో ప్రజలు ఇచ్చిన తీర్పును ఒకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. చంద్రబాబు ప్రతిపక్ష హోదాలో హుందాగా ఉండాలని లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ



మేయర్ కటుమూరి సతీష్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లుశంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్ శశి కళా, శ్రీనివాస్, కార్పొరేటర్లు కఠారి అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,ఆళ్ల లీలావతి & శ్రీనివాసరావు,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,మాజీ కార్పొరేటర్లు బాక్సర్ రాజు,జి.వి.రమణి,బులుసు జగదీశ్,వార్డు అధ్యక్షులు పైడి రమణ,కె.పిరత్నాకర్,దుప్పలపూడి శ్రీనివాసరావు,సీనియర్ నాయకురాలు పేడాడ రమణి కుమారి,డైరెక్టర్లు ప్రసాద్,వాసు,ఐ.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే నాలుగైదేళ్లలో లక్ష ఉద్యోగాలు

## : సింధియా



దిల్లీ: దేశంలోని డ్రోన్ సర్వీస్ రంగంలో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. రాబోయే నాలుగైదేళ్లలో ఈ రంగంలో లక్ష ఉద్యోగాలు వస్తాయన్నారు. శుక్రవారం దిల్లీలో ఇండో అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐఏసీసీ) ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో సింధియా మాట్లాడారు. డ్రోన్ రంగం కోసం ఉత్పాదకత అనుసంధాన పథకాన్ని చేపట్టామనీ.. ఇక్కడ డ్రోన్ తయారీకి సంబంధించి ఓ కొత్త పరిశ్రమ ఆదాయం రూ.60కోట్లుగా ఉంటే.. వచ్చే మూడేళ్లలో ఆ పరిశ్రమ రూ.120 కోట్ల ప్రోత్సాహకం పొందే అవకాశం కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. గతేడాది ప్రకటించిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల (పీఎల్ఐ) పథకం కింద డ్రోన్లు, డ్రోన్ విడిభాగాల తయారీదారులకు రాబోయే మూడేళ్లలో కంపెనీ చేసిన వాల్యూ అడిషన్‌లో 20శాతం ప్రోత్సాహకం ఉంటుందన్నారు. పీఎల్ఐ పథకం కింద 14 డ్రోన్ కంపెనీలు లబ్ధిదారులుగా ఎంపికైనట్టు ఇప్పటికే పౌరవిమానయాన మంత్రిత్వశాఖ జాబితాను విడుదల చేసినట్టు పేర్కొన్నారు. డ్రోన్ల తయారీ రంగాన్ని విస్తరించేందుకు దాదాపు రూ.5వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు కేంద్రం చూస్తోందని సింధియా అన్నారు. ఈ రంగంలో వచ్చే నాలుగైదేళ్లలో లక్ష ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. భారత్‌లో నగరీకరణ భారీగా జరుగుతోందనీ.. 2031 నాటికి జాతీయ ఆదాయంలో 75శాతం నగరాలనుంచే వస్తుందని పేర్కొన్నారు. వచ్చే దశాబ్దంలో భారతదేశ భవితవ్యాన్ని నిర్ణయించడంలో రవాణా, లాజిస్టిక్స్ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుతం దేశంలో దాదాపు 140 విమానాశ్రయాలు ఉన్నాయన్న సింధియా.. రాబోయే నాలుగైదేళ్లలో మరో 50శాతం పెంచేందుకు కేంద్రం యోచిస్తోందన్నారు. అలాగే ప్రస్తుతం వాణిజ్య విమానాలు 710 ఉండగా.. వాటిని రాబోయే ఐదేళ్లలో 1200కి పెంచనున్నట్టు తెలిపారు. వైమానిక శిక్షణా సంస్థల్ని భారీగా పెంచాలని కేంద్రం చూస్తోందన్నారు. ప్రస్తుతం 34 శిక్షణా సంస్థలు ఉండగా.. వాటిని కొద్ది సంవత్సరాల్లోనే 58కి పెంచేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. అంతర్జాతీయ ఎయిర్‌క్రాఫ్ట్ కాంపోనెంట్ పరిశ్రమ భారత్‌లో దూసుకుపోతోందన్నారు.

బోయింగ్ సంస్థ ప్రస్తుతం భారత్ నుంచి 1బిలియన్ డాలర్ల విమాన విడిభాగాలను దిగుమతి చేసుకుంటుండగా.. ఎయిర్‌బస్ సంస్థ కూడా 650 మిలియన్ డాలర్ల మేర విడిభాగాలను దిగుమతి చేసుకుంటున్నట్టు సింధియా వివరించారు.

# విజయవాడ అత్యాచార ఘటన.. బాధిత కుటుంబానికి రూ.10లక్షలు : సీఎం జగన్ ఆదేశం

అమరావతి: విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో మానసిక వికలాంగురాలిపై సామూహిక అత్యాచార ఘటన నేపథ్యంలో పోలీసుల అలసత్వంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ వ్యవహారంలో కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. ఎవరి నిర్లక్ష్యం ఉన్నా ఉపేక్షించవద్దని.. బాధ్యులపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు సీఎంవో అధికారులకు జగన్ ఆదేశాలిచ్చారు. బాధిత కుటుంబానికి అండగా నిలవాలని.. ఆ కుటుంబానికి వెంటనే రూ.10లక్షల పరిహారం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. మరోవైపు సీఎం జగన్ ఆదేశాలతో విజయవాడ ఆసుపత్రి సిబ్బందిపై వైద్యఆరోగ్యశాఖ చర్యలు ప్రారంభించింది. నిందితులు ఫాగింగ్ ఏజెన్సీకి చెందిన కార్మికులుగా గుర్తించి వారిని పూర్తిగా విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. విజయవాడ ఆసుపత్రిలోని సెక్యూరిటీ ఏజెన్సీకి, ఫాగింగ్ ఏజెన్సీకి టెర్మినేషన్ నోటీసులు ఇచ్చారు. ఈ ఘటనపై శాఖాపరంగా దర్యాప్తు చేపట్టాలని మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. దీనిపై నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని చర్యలు చేపట్టే అవకాశముంది.

# విశాఖ జాబ్‌మేళాలో దాదాపు 25 వేల ఉద్యోగాలు

- ఇప్పటికే 77 వేల ఉద్యోగార్థులు రిజిస్ట్రేషన్ మొత్తం 206 కంపెనీల రాక.
- పక్కాగా ఏర్పాట్లు నేడు, రేపు (శని, ఆదివారాలు) ఏయూలో జాబ్‌మేళా
- అవసరం అయితే సోమవారం కూడా జాబ్ మేళా
- ఎంపీ, వి.విజయసాయిరెడ్డి ప్రకటన





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైయస్సార్సీపి జాబ్ మేళా లో సుమారు 25 వేల మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఎంపీ విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ, వైవీఎస్ మూర్తి ఆడిటోరియమ్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ అనుబంధ విభాగాల ఇంఛార్జ్ వి.విజయసాయిరెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీలో అన్ని ఏర్పాట్లు పూర్తి 206 కంపెనీలకు మొత్తం 206 గదుల కేటాయించారని అన్నారు. ప్రతి కంపెనీ వద్ద 4గురు వలంటీర్లు. మొత్తం 860 మంది ప్రతి భవనం వద్ద 5గురు టీచర్లకు బాధ్యతలు 30 వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని వి.విజయసాయిరెడ్డి వెల్లడించారు.

### విద్యతోనే విజ్ఞానం -ఉద్యోగం:.....

సీఎం వైయస్ జగన్ గత మూడేళ్లుగా వినూత్న పథకాలు అమలు చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే కాకుండా, నూతన విద్యా విధానాన్ని కూడా అమలు చేస్తున్నారు. నాడు-నేడు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా మార్చేస్తున్నారు. ఆ విధంగా విద్యా ప్రమాణాలు పెంచుతున్నారు.

విద్య అనేది విజ్ఞానాన్ని పెంచుతుంది. దాంతో ఉద్యోగ అవకాశాలు కూడా పెంచాలన్నది సీఎంగారి లక్ష్యం. అందుకే విద్యా సంస్థలను పారిశ్రామిక, సేవా రంగాలకు అనుసంధానం చేస్తున్నారు. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జీఈఆర్)ను 36 శాతం నుంచి 50 శాతానికి పెంచే విధంగా కొత్త కోర్సులు, నూతన విద్యాలయాలు ప్రారంభించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

### ఉద్యోగాల కల్పన-సామాజిక బాధ్యత:....

మూడేళ్ల కాలంలో సీఎం వైయస్ జగన్ 4 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాకుండా, ప్రైవేటు రంగంలో కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం జాబ్‌మేళాలు ప్రారంభించాం. తొలుత ఈ కార్యక్రమాన్ని తిరుపతిలో నిర్వహించాం. అక్కడ 5 వేల ఉద్యోగావకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంటే, 7 వేలకు పైగా ఉద్యోగాలు వచ్చాయి. ఒక సామాజిక బాధ్యతగా వైయస్సార్ కాంగ్రెస్ ఈ జాబ్‌మేళా నిర్వహిస్తోంది.

### విశాఖ జాబ్‌మేళా-ఏర్పాట్లు:....

విశాఖలో శని, ఆదివారాలు (23, 24 తేదీలు) ఈ కార్యక్రమం జరుగుతుంది. ఇక్కడ 206 కంపెనీలు రిజిస్టర్ చేసుకున్నాయి. అవసరం అయితే, సోమవారం కూడా నిర్వహిస్తాం. ఇక్కడ 77 వేల మంది ఉద్యోగార్థులు రిజిస్టర్ చేసుకున్నారు. 23,935 ఖాళీలు ఇక్కడ భర్తీ చేయబోతున్నాం. దాదాపు 25 వేల ఉద్యోగాలు. అంటే కుటుంబంలో నలుగురిని లెక్క వేసుకున్నా, దాదాపు లక్ష మంది ముఖాల్లో చిరునవ్వులు చూడబోతున్నాం. 206 కంపెనీలకు 206 రూమ్‌లు కేటాయించాం. ప్రతి రూమ్ వద్ద ఆ కంపెనీకి సంబంధించి పూర్తి వివరాలు ప్రదర్శిస్తారు. ఏయే ఉద్యోగాలు, ఏయే అర్హతలు కావాలన్నది రూమ్ దగ్గర స్పష్టంగా ప్రదర్శించడం జరుగుతుంది.

ప్రతి బ్లాక్‌లో వేర్వేరుగా ఫార్మా, ఐటీ, బీపీఓ, బ్యాంకింగ్, మ్యానుఫ్యాక్చరింగ్, టెక్స్‌టైల్స్, ఇన్సూరెన్స్, మార్కెటింగ్ వంటి తొమ్మిది విభాగాలుగా విభజించి, ఆ రూమ్‌లు కేటాయించాం. ఇందుకోసం 13 భవనాల్లో 206 గదులు సిద్ధం చేయడం జరిగింది.క్యూఆర్‌సీ (క్విక్ రెస్పాన్స్ కోడ్) ద్వారా విద్యార్థులు తమ అర్హతలకు తగిన భవనాన్ని ఎంపిక చేసుకుని అక్కడికి వెళ్లాల్సి ఉంటుంది. ప్రతి భవనం దగ్గర హెల్ప్ డెస్క్‌లు ఉంటాయి. అక్కడ మీకు కావాల్సిన పూర్తి సమాచారం ఇస్తారు. కియోస్క్‌లు కూడా ఉంటాయి.

వాటి ద్వారా కూడా విద్యార్థుల పని సులభం అవుతుంది.ఎండలు బాగా ఉన్నాయి కాబట్టి, ముందు జాగ్రత్తగా మూడు వైద్య బృందాలు ఏర్పాటు చేస్తున్నాం.

విద్యార్థులకు మంచినీళ్లు, నిమ్మరసం అందుబాటులో ఉంచుతున్నాం. మహిళలు, గర్భిణిలు వస్తే వారికి ఇబ్బంది కలగకుండా చూస్తాం. ఒక భవనం నుంచి మరో భవనం వద్దకు వెళ్లడం కోసం ఎలక్ట్రిక్ వెహికిల్స్ ఏర్పాటు చేశాం.ఇక్కడకు వచ్చిన 206 కంపెనీలకు ఒకొక్కరికి 4గురు వలంటీర్లు, ప్రతి భవనానికి 5గురు టీచర్లను నియమించాం. ఆ మేరకు 860 మంది వలంటీర్లు ఇక్కడ సేవలందించనున్నారు. అవసరం అయితే సోమవారం కూడా కార్యక్రమం నిర్వహించి 30 వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా ప్రయత్నిస్తాం.

### అందరి సహకారం:....

ప్రతిదీ ఒక క్రమ పద్ధతిలో చేస్తూ, కార్యక్రమంలో ఏ ఒక్కరికి ఏ మాత్రం అసౌకర్యం కలగకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తోంది. ఇందుకు ఆంధ్రా యూనివర్సిటీ కూడా సహాయ సహకారం అందిస్తోంది. వర్సిటీ వీసీ డాక్టర్ ప్రసాదరెడ్డి గారితో పాటు, మంత్రి అమర్‌నాథ్, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఈ కార్యక్రమం కోసం ఎంతో కృషి చేస్తున్నారు.

### ఎన్ని ఇంటర్వ్యూలకైనా హాజరు:.....

ఇక్కడికి చాలా పెద్ద కంపెనీలు వస్తున్నాయి కాబట్టి, విద్యార్థులు కావాలంటే అయిదారు రెస్యూమ్స్ తెచ్చుకోవచ్చు. వారు కోరుకున్న ఉద్యోగం కోసం ప్రయత్నించవచ్చు. ఆ మేరకు ఇంటర్వ్యూలకు హాజరు కావొచ్చు. ప్రతి రూమ్ దగ్గర అక్కడ ఏయే ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి. అర్హతలు ఏం కావాలి? ఎక్కడ ఆ ఖాళీలున్నాయి? ఎంత మందిని భర్తీ చేస్తారన్న అన్ని పూర్తి వివరాలు ప్రదర్శిస్తారు.

### ఎప్పటికప్పుడు నియామకపత్రాలు:....

జాబ్‌మేళా కార్యక్రమాన్ని లాంఛనంగా శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తాం. 15 నిమిషాల్లోనే దాన్ని పూర్తి చేస్తాం. అయితే అప్పటికే ఉదయం 8.30 గంటలకే ఇంటర్వ్యూలు మొదలై సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయి. ఉద్యోగాలకు ఎంపికైన వారికి ప్రతి రోజూ సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు స్నాతకోత్సవ మందిరంలో నియామక పత్రాలు ఇవ్వడం జరుగుతుంది.ఈ ఇంటర్వ్యూలకు దాదాపు 50 వేల మంది హాజరు కావొచ్చు. దాదాపు 25 వేల మందిని నియమించవచ్చు. అంటే ప్రతి ఇద్దరిలో ఒకరు ఎంపిక అవుతారు.

ఎక్కడైనా ఆయా సంస్థల ఉన్నతాధికారుల అనుమతి కావాల్సి వస్తే, ఆ విద్యార్థులకు మాత్రం ఒక వారం రోజుల్లో నియామక పత్రాలు పంపడం జరుగుతుంది.

### ఇది నిరంతర కార్యక్రమం:....

ఈ జాబ్‌మేళా నిరంతరం కొనసాగుతుంది. కాబట్టి ఉద్యోగాలు రాని వారు నిరాశ చెందవద్దు. ఇప్పటికే 77 వేల మంది నమోదు చేసుకున్నారు కాబట్టి, ప్రస్తుతానికి రిజిస్ట్రేషన్లు ఆపాం. వీలైనంత మందికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉండకూడదన్నదే సీఎం వైయస్ జగన్ లక్ష్యం. అందుకే ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాం. అందుకే ఇక్కడ అవసరమైతే సోమవారం కూడా కార్యక్రమం నిర్వహిస్తామని విజయసాయిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, కే కే రాజు, మిలీనియం శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, వరుదు కళ్యాణి, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతరామరాజు సుధాకర్, మరియు పలు అనుబంధా సంఘాల ప్రతినిధులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి ఆలయానికి విరాళం అందజేసిన బోకం స్వామి నాయుడు



సబ్బవరం (విజయభాను న్యూస్) : సబ్బవరం మండలంలోని నారపాడు పంచాయతీ నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయానికి తవ్వవాని పాలెం సర్పంచ్ బోకం. స్వామి నాయుడు ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం ఉదయం ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ మామిడి.శంకరరావు ఆహ్వానం మేరకు వైఎస్సార్సీపీ నేత,పిలిస్తే పలికే మానవ రూపంలో ఉన్న దైవం,తవ్వవానిపాలెం ప్రజల గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్న నేత సర్పంచ్ అన్నయ్య బోకం.స్వామి నాయుడు అన్నారు.ఆ మొత్తాన్ని సర్పంచ్ మామిడి. శంకరరావుకి అందజేశారు కాగా బోకం. శ్రీనివాస్ కి,సర్పంచ్ బోకం.స్వామి నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు నారపాడు సర్పంచ్ మామిడి.శంకరరావు ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు,ఆలయ కమిటీ వారు,వైఎస్సార్సీపీ నేత పి.రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ ధరిత్రి దినోత్సవం (World Earth Day) సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో డా.యు.స్వరాజ్య లక్ష్మి, ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు మరియు డా.కె.విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మొక్కలు నాటి ప్రతీ ఒక్కరూ తమ తమ ప్రదేశాల్లో మొక్కలు నాటడం వల్ల తగినంత ఆక్సిజన్ లభిస్తుందని మరియు ఆరోగ్యంగా జీవించ వచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో బి.నాగేశ్వర రావు, డా.కె.సురేష్, RBSK కోఆర్డినేటర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com